# కర్నూలు | నంద్యాల వార్త

5 ఆగస్టు , 2023 శనివారం పేజీలు 4


## ప్రతి గడపను తొక్కుతున్న కోడుమూరు ఎమ్మెల్యే

- నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సుడిగాలి పర్యటనలు
- ప్రతి గడపకు జగనన్న పథకాలు - వైసీపీ శ్రేణుల్లో .. పెరిగిన జోష్



**కోడుమూరు, ఆగష్టు 4, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వరామంగా కొనసాగుతున్న గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాలు కోడుమూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో నిర్వహించే గడప గడపకు మనప్రభుత్వంలో ఎమ్మెల్యే ప్రతి గడపను తొక్కుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ జనంలోకి వెళ్తున్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాలలో కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రెండవ స్థానంలో ఉన్నారని సాక్షాత్తుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన మోహన్‌రెడ్డి ప్రకటనలు చేసిన విషయం మరువలేనిదిగా అభ్యవర్ణించవచ్చు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన ఎమ్మెల్యే సుధాకర్‌కు ఈ కార్యక్రమాన్ని మరింత జోష్ నింపారు. అలుపెరగ కుండా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆయా గ్రామాలల్లోని వైకాపా శ్రేణులకు కూడా అదే జోరును పెంచుతూ ఎమ్మెల్యేకు తోడుగా వుంటూ ఆయనకు బాసటగా నిల్చి ప్రతి గడపలను తొక్కుతున్నారు. గత రెండు రోజుల నుంచి కోడుమూరు మేజర్ గ్రామ పంచాయితిల్లోని ఆయా కాలనీలల్లో ఎమ్మెల్యే పర్యటిస్తున్నారు. శుక్రవారం 213వ రోజు సందర్భంగా పట్టణంలోని మాల, శాంతి నగర్ కాలనీలలో గడప గడపకు మనప్రభుత్వం కార్యమ్రాలను నిర్వహించారు. ఈ కాలనీలలో ఆయన ప్రతి గడపను తొక్కుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రభుత్వ క్యాలెండర్‌ను అందిస్తూ ఇంటింటికి తిరిగారు. గత నాల్గేళ్లుగా వైకాపా ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైన ఉంటే వాటిని వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని కోరతూ వారికి అక్కడిక్కడే పథకాలు మంజూరు చేస్తానని చెప్పుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎంపిడివో చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి రవిప్రకాష్, డిప్యూటీ తాహశీల్దార్ రామాంజినేయులు, స్థానిక వైకాపా నాయకులు అద్దుగుల రాజ శేఖరరెడ్డి, లాయర్ ప్రభాకర్, ప్రతాపరెడ్డి, ఏకాంబరం, కౌలుట్ల, తదితరులు పాల్గొన్నారు.

## 102 టియంసిలుగా శ్రీశైలం జలాశయం..!



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు04, ప్రభాతావార్త**

శ్రీశైలం జలాశయంకు శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి 102.8910 టియంసిల నీటి సామర్థ్యం నమొదు అయింది. ఈక్రమంలోనే డ్యాం నీటిమట్టం 825.859 అడుగులకు చేరుకుంది. కాగా జూరాల స్పిల్‌వే గుండా 12,232 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండడగా విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 36,187 క్యూసెక్కుల నీరు మొత్తం జూరాల జలాశయం నుండి దిగువ శ్రీశైలం రిజర్వాయర్‌కు 48,510 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వచ్చి చేరుతుంది. జరుగుతుంది. శ్రీశైలం జలవిధ్యుత్ కేంద్రాల్లో ఎటువంటి ఉత్పత్తి జరగడం లేదు.

## విశేషంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు04, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చక స్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామి అమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.



## పార్టీలకు అతీతంగా.. అభివృద్ధి సంక్షేమ పథకాలు..!

- వందవాగిలి గ్రామానికి సంక్షేమ పథకాల ద్వారా రూ.17,66,044లు లబ్ది
- తెదేపా మాజీ ఎంపిపి హెబ్బటం రాజగోపాల్‌రెడ్డి వైకాపాలో చేరిక



**ఆలూరు/హొళగుంద, ఆగస్టు 4, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు..అందిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి జయరాంకు సింగిల్ విండో చైర్మన్ వందవాగిలి మల్లికార్జున ఆద్వర్యంలో పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా గ్రామంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని మంత్రి తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ ప్రజలకు గ్రామ సచివాలయ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. మహాత్మ గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం గ్రామ సచివాలయాల ద్వారా సాధ్యమైందన్నారు. దేశంలో ఇప్పటివరకు ఎక్కడా లేనివిధంగా ఏపి ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థలకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో దాదాపు 35ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500సేవలు అందుబాటులో ఉండడం ద్వారా ప్రజలకు నేరుగా గ్రామస్థాయిలోనే మెరుగైన సేవలు సచివాలయం ద్వారా ప్రతిఒక్కరికి అందుతున్నాయన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరు కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందలేదని భాదపడరాదని సచివాలయ సిబ్బందికి తెలిపారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజా సంక్షేమమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాల్లో జగనన్న సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా గర్బిణులు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న కిట్లను మంత్రి పంపిణీ చేశారు. గర్బిణులు, చిన్నారులు, బాలింతల కోసం ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ పోషణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో మంత్రి పర్యటిస్తూ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రతి గడపలో అర్హత ప్రకారం సంక్షేమ ఫలాలు లభించాయన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పథకాల అమలు తీరును తెలుసుకునేందుకు నూతన ఒరవడికి సిఎం శ్రీకారం చుట్టారన్నారు. సంక్షేమ ఫలాల ద్వారా వందవాగిలి గ్రామం పంచాయతీలోనే దాదాపు రూ.17,66,044లు అర్హత ఉన్న ప్రతిఒక్కరికి అవినీతి లేకుండ నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న బసవన్న దేవాలయ పనులను మంత్రి పరిశీలించి దేవాలయ నిర్మాణం కొరకు రూ.2లక్షలు విరాళం అందచేశారు. అలాగే గ్రామానికి చెందిన తెదేపా మాజీ ఎంపిపి హెబ్బటం రాజగోపాల్‌రెడ్డి తన అనుచరులతో మంత్రి జయరాం సమక్షంలో వైకాపాలో చేరారు. మంత్రి జయరాం పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో అభివృద్ధి పనుల కొరకు రూ.20లక్షలు వ్యయంతో రోడ్డు, డ్రైనేజీల కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి జయరాం, మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులును సింగిల్‌విండో చైర్మన్ మల్లికార్జున, సీనియర్ నాయకులు మేలిగిరి, జయన్నలు గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ షఫీవుల్లా, ఎంపిపి తనయుడు ఈసా, జడ్పి వైస్ చైర్మన్ బావ శేషప్ప, వైస్ ఎంపిపిలు కెంచప్ప, హనుమప్ప, బోర్డు అడ్వైజర్ చైర్మన్ మల్లికార్జున, ఎంపిటిసి భర్త లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్‌నాయుడు, సీనియర్ నాయకులు నాగప్ప, ప్రహ్లాదరెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, ఎల్లార్తి వైకాపా యువ నాయకులు యల్లప్ప, ఎస్‌కె గిరి, సీనియర్ నాయకులు రామకృష్ణ, నందీష్, శీనప్ప, లక్ష్మయ్య, ఎంపిటిసి శివన్న, ఎండిహళ్లి రంగస్వామి, ఉపసర్పంచ్ భర్త దొడ్డబసప్ప, నెరణికి వీరనాగ, హాలహర్వి జడ్‌పిటిసి లింగప్ప, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ మంత్రికి.. బెయిల్ మంజూరు..!

- సీనియర్ సిటిజన్ కావడంతో కోర్టు బెయిల్ మంజూరు



**నంద్యాల క్రైం, ఆగష్టు 4, ప్రభాతవార్త:**

మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డికి శుక్రవారం జడ్జి బెయిల్ మంజూఉరు చేశారు. వివరాల్లోకి వెళ్లితే 2014 సంవత్సరం మున్సిపల్ సమావేశంలో దివంగత నేత భూమా నాగిరెడ్డి, మాజీ మంత్రి శిల్పా వర్గానికి చెందిన వారు ఒకరికొకరు పరస్పర దాడులుచేసుకున్న నేపథ్యంలో టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో భూమాపై కేసు నమోదు అయింది. కాగ శిల్పామోహన్‌రెడ్డిపై కోర్టు నుండి భూమానాగిరెడ్డి ప్రైవేట్‌కంప్లెంట్‌లు ఇవ్వడంతో 307 నమోదు అయింది. తన తరుపున న్యాయవాదులు బెయిల్‌కోసం వేశారు. కానీ కిందికోర్టులో బెయిల్ పర్మిషన్ ఇవ్వకుండానే జిల్లా కోర్టును అశ్రయించారు. టూటౌన్ పోలీసులు సమన్లు శిల్పాకు జారీచేయకుండానే జిల్లా జడ్జి సమక్షంలో హాజరుకావాలని చెప్పడంతో శిల్పా కోర్టులో హాజరయ్యారు. న్యాయవాదులకు, జడ్జికి వాదోపవాదనాలు ఉదయం 11.30 గంటల నుంచి 4 గంటల పాటు జరిగాయి. వాదోపవాదనలు విన్న జడ్జి సీనియర్ సిటిజన్ కావడంతో మానవదృక్పదంతో బెయిల్ మంజూరు చేశారు.

## సంగమేశ్వరం శిఖరం పై భాగం తాకిన కృష్ణాజలాలు

**కొత్తపల్లి, అగష్టు4, ప్రభాతవార్త ;**

సప్తనదుల సంగమేశ్వరం గర్భాలయంశిఖరం పై భాగం వరకు శుక్రవారం కృష్ణాజలాలు చేరాయి. ఎగువ నుండి శ్రీశైల జలాశాయనికి వరదపోటెత్తడంతో శ్రీశైల జలాశాయ నీటిమట్టం శుక్రవారం సాయంత్రానికి 859 అడుగులకు చేరడంతో సంగమేశ్వరం గర్భాలయంశిఖరం పై భాగం వరకు కృష్ణాజలాలు చేరాయి. రోజుకు మూడు అడుగులమేర నీరు పెరుగుతున్నాయి. శ్రీశైల జలాశాయ నీటిమట్టం 865 అడుగులకు చేరితే ఆలయం పూర్తిగా జలాదివాసం అవుతుంది. ఇలాగే వరద కొనసాగుతే రెండు రోజుల్లో పూర్తిగా జలాధీవాసమయ్యే అవకాశం ఉంది. గర్భాలయశిఖరం కృష్ణానది నీటిలో తెలాడుతున్నట్లు కనువిందు చేస్తుంది.



## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**నంద్యాల మున్సిపల్, ఆగష్టు 4, ప్రభాతవార్త:**

పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 37,38వార్డుల్లో ఎమ్మెల్యే అధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వకార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈక్రమంలో కౌన్సిలర్ సావిత్రమ్మ, ఆమె భర్త రమణ అధ్వర్యంలో వార్డు ప్రజలు ఎమ్మెల్యేకుఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటివద్దకు వెళ్లి ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకందరికి సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అందాలన్న ఉద్దేశ్యంతో గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలతో పాటు వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతుండడంతో పేదలు ఆర్థికంగా అభివృద్ధిచెందారని తెలిపారు. అయితే ఇటీవల జనసేన నాయకులు పవన్‌కళ్యాణ్ వాలంటీర్ల సేవలపై ఎన్నో విమర్శలు చేస్తున్నారని తెలిపారు. దీంతో పవన్‌కళ్యాణ్, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీరుపై రాష్ట్రప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన కలిసి పోటీచేసినా వారికి ప్రతి పక్షహోదా సీట్లుకూడ రావన్నారు. వైసీపీకి 175కు 175 స్థానాలు గెలిపించడానికి రాష్ట్ర ప్రజలు ఎప్పుడో నిర్ణయం తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మున్సిపల్ వైస్‌చైర్మన్ పాంషావలి, అఫ్కోడైరెక్టరు సుబ్బరాయుడు, మున్సిపల్ డిఈలు జయభారత్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మధుకుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ శివప్రసాద్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్ అధికారి నాయక్ వైసీపీ నాయకులు అంకాలయ్య, బాబురావు, తిరుప తయ్య, జాకీర్ వుశేన్, అన్వర్‌బాష, రామ కృష్ణరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పుల్లమ్మ, ఖాజా వుశేని, వెంకటస్వామి, ఆచారి, రాము, ఉమాకాం తయ్య, బాబు, చిరు, సోమశేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## 'డోన్' టిడిపి ఓ పెద్ద 'డ్రామా కంపెనీ'

: టిడిపి ఇన్‌చార్జి టీంలీడర్‌గా పెద్ద కళాకారుల బృందం
: అబద్దాలను ఎలా నమ్మించాలన్న దానిపైనే వారి శిక్షణ
: చెరువుల అభివృద్ధిపై మాట్లాడే ఇంకితజ్ఞానం వుందా?
: నిజాలను బహిరంగంగా తేల్చుకుందాం... రచ్చకు సిద్దమా...?
: ఆరోపణలు చేసేముందు నిరూపించే దమ్ము...ధైర్యం ఉండాలి
: కెయి సోదరులు చేతకానివారని చెరువుల్లోకి దిగి చెప్తున్నావా...
: బుగ్గనపై... చేసే అభివృద్ధిపై... ఎందుకంత ఈర్ష్య...ద్వేషాలు

2లో

-డోన్ టిడిపిపై వైకాపా నేతల ద్వజం

డోన్‌లో తెలుగుదేశం పార్టీ ఒక పెద్ద డ్రామా కంపెనీగా తయారైంది. ఉదయం లేచిన దగ్గరినుంచి వారి దినచర్య మొత్తం కూడా మంత్రి బుగ్గన చేస్తున్న అభివృద్ధిపై విషం వెల్లగక్కుతూ...అబద్దాలను విస్తృతంగా ప్రచారం చేయడం...ఇందుకు వారు ఎంచుకునే మార్గం చెరువుల్లోకి దిగడం...కుంటల్లోకి దిగడం... రోడ్లపై ఎక్కడైనా గుంతలుంటే అక్కడ దిగి ఫోటోలు దిగడం...అబద్దాపు ప్రచారాలను కెమరాలముందు ఊదడం...ఇది వారి దినచర్యలో బాగంగా మారిపోయిందని వైకాపా నేతలు తీవ్రస్థాయిలో ఆరోపణలను సందించారు. ఎంతగా దిగజారారంటే కనీసం తాము ఇన్‌చార్జిగా వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలన్న ఆంకితజ్ఞానాన్నికూడా విస్మరించి నోటికి ఏది తోస్తే అది మాట్లాడుతూ తన చవకబారు తనాన్ని ప్రజలముందు నిరూపించుకుంటున్నారని దుయ్యబట్టారు.



**డోన్, ఆగస్టు 4, ప్రభాతవార్త :**

ఏదైనా మాట్లాడితే అందులో కొంతలో కొంతైనా నిజముండాలని...దానిని నిరూపించే దమ్ము...ధైర్యంకూడా వుండాలని వారు సవాల్‌చేసారు. తమ నాయకుడు చంద్రబాబు ప్రాజెక్టులు చూస్తే...మనం చెరువులు చూడాలి లేదంటే టిక్కెట్‌కూడా దక్కదేమో అన్న అబద్రతా భావంతో చెరువులనుకూడా కెయి సోదరులు నింపలేని అసమర్థులంటూ వారిని కూడా చేతకానివారిగా చేస్తూ ఏవిదంగానైనా అధిష్టానముందు టిక్కెట్ దక్కించుకునేందుకు రోజూ ఫోటో సెషన్ కార్యక్రమాన్ని పెట్టుకున్నారని అందుకు ఆయన వెంటవుంటేవారు కూడా తబలాబృందంలా తయారయ్యారని మాట్లాడారు. పట్టణంలోని మంత్రి బుగ్గన రాజారెడ్డి స్వగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎపి మీట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రామచంద్రుడు, సీనియర్ అడ్వకేట్ ఎం నాగభూషణంరెడ్డి వైకాపా సీనియర్ నాయకులు టిఇ దినేష్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్‌హుస్సేన్, పార్టీ నేత దొరపల్లి చిరంజీవి తదితరులు దేశంనేతల తప్పుడు ప్రచారంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**చెరువులకు ఎవరు ఏంచేసారో తేల్చుకుందామా..**

చెరువులకు నీళ్ల నింపే కార్యక్రమాన్ని ఏ ప్రభుత్వంలో ప్రతిపాదించారు... ఏ ప్రభుత్వంలో నిదులు ఎన్ని కేటాయించారు.... ఏ ప్రభుత్వంలో ఎంత శాతం అభివృద్ధి జరిగిందో తేల్చుకునేందుకు బహిరంగంగా..

## పుంగనూరులో చంద్రబాబుపై.. రాళ్లదాడి హేయమైన చర్య

- వైసీపీ ప్రభుత్వానికి పతనం మొదలయింది : మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లె రూరల్, ఆగష్టు 4, ప్రభాతవార్త:**

చంద్రబాబుపై జరిగిన రాళ్ళదాడి హేయమైన చర్య అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్థన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం విలేఖరుల సమావేశం అనంతరం టిడిపి కార్యాలయ అవరణలో గల రాఘవేంద్రస్టోర్ నందు నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిసి మాట్లాడుతూ ఈవైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రతిచోట దౌర్జన్యాలు అక్రమాలు, రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. గతంలో జగనమోహన్‌రెడ్డిపాదయాత్ర చేస్తున్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగన్‌మోహన్‌రెడ్డికి పూర్తి బందోబస్తుకల్పించి ఎటువంటి అటంకాలు కలుగకుండా పాదయాత్రకుపూర్తిగా సహకరించడం జరిగిందన్నారు. ఇప్పుడు నారాచంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా పుంగనూరు సభలో పెద్దారెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు చంద్రబాబుపై రాళ్లు రువ్వడం, దాడి చేయడం హేయమైన చర్య అని వైసీపీ ప్రభుత్వం పతనం మొదలయిందని పేర్కొన్నారు. అదేవిధంగా రానున్న 2024 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, నంద్యాల పార్లమెంటు తెలుగుయువత కార్యదర్శి ఎర్రబోలు పవన్ కుమార్‌రెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రావణమాస ఉత్సవాలను విజయవంతం చేద్దాం

: సబ్ కలెక్టర్, ఈఓ

**కౌతాళం, ఆగస్టు04, ప్రభాతవార్త ;**

శ్రావణమాస ఉత్సవాలను విజయవంతం చేయడం మనందరి బాధ్యత అని ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఈఓ వాణి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి పుణ్యక్షేత్రంలో నిర్వహించిన సమన్వయకమిటీకి ముఖ్య అతిథిగా సబ్‌కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈరన్నస్వామి వారి 2023 సంవత్సరం శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా అన్నిశఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్, అన్నిశాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ శ్రావణమాసంలో లక్ష్మినరసింహస్వామి (ఈరన్నస్వామి) వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రావణమాస ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌రెడ్డి, ఎంపీడీఓ సుబ్బరాజు, ఎంపీపీ అమరేష్, సీఐ ఎరిషావలి, ఆలయ కమిటీ సభ్యులు కబ్బేరు వెంకోబా, ప్రధాన అర్చకులు వీరప్ప, ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 'డోన్' టిడిపి ఓ పెద్ద 'డ్రామా కంపెనీ'

(మొదటి పేజీ తరువాయి ) : సిద్ధమాయని వారు సవాల్‌చేసారు. చెరువుల్లోకి దిగి ఫోటోలు దిగి ఏది బడితే అది మాట్లాడితే సరిపోదని నిజం తెల్సుకుని మాట్లాడితే గౌరవం పెరుగుతుందని హితవు చెప్పారు. చెరువుల సంఖ్యకూడా తెలియని మీరు ఒక నాయకులాయని ఎద్దేవాచేసారు. మొదట 68చెరువులు ఉండగా వాటిని మంత్రి బుగ్గన నేతృత్వంలో అదనంగా 7చెరువులను చేర్చి 75చెరువులకు నీళ్ల నింపే అవరభాగీరథ కార్యక్రమం చేపడితే ఎక్కడ మంచిపేరువచ్చి తమకు డిపాజిట్లు గల్లంతు అవుతాయన్న అక్కసుతో కరకట్టలెందుకు, చెరువులెందుకు అంటూ విమర్శలు చేస్తున్నారని అన్నారు. 2018లో 224కోట్లకు ప్రతిపాదనలు పంపగా ఎన్నికలకు ముందు ఆదరాగా జనాలను నమ్మించాలని కోయా కంపెనీకి 186కోట్లకు అగ్రిమెంటు చేసి 2018లో 25కోట్లు, 2019 ఎన్నికల నెలముందు 7కోట్లు మొత్తం కేవలం 32కోట్లుతో పైపులను కొని పబ్లిషిటీ స్టంట్ చేసింది వాస్తవమని తెలుసుకుంటే బాగుంటుందన్నారు. కేవలం 13.37శాతం పనులు మాత్రమే చేసారని వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత 165కోట్లు ఖర్చుచేసి చెరువుల సామర్థ్యాలను పెంచి రైతులకు మేలుచేస్తుంటే ఓర్చుకునే సహనం లేకపోవడం సిగ్గుచేటన్నారు. కరకట్టలంటే ఏమిటోకూడా తెలియకుండా ఒక్కొక్కరు ఒక్కో నిపుణులైన ఇంజనీరుల్లాగా మాట్లాడుతుంటే విషయం తెలిసినవారికి ఒక డ్రామాకంపెనీవారు వల్లించినట్లుగా వుందని అన్నారు. సమావేశంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లతోపాటు వైకాపా గ్రామ నాయకులు చనుగొండ్ల మద్దిలేటి, లక్ష్మంపల్లి రాజేష్, కొండపేట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పరిశీలన

**పెద్దకడుబూరు,ఆగస్టు 4,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దకడుబూరు బీసీ కాలనీ నందు శుక్రవారం పోలింగ్ బూత్ 208లో బిఎల్ఓ. వెంకటేశ్వర్లుఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించారు. ఓటర్లను పిలిచి పేర్లను చదివి వినిపించారు. అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఓటర్లను కోరారు. కాలనీలో 18.సం.లు నిండిన యువతీ,యువకులు ఉంటే తక్షణమే ఓటరు నమోదు కొరకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యానిమేటర్ ఇంఛార్జ్ తలారి అంజి,బూత్ ఇంఛార్జ్ మీ-సేవ అంజనేయులు పాల్గొన్నారు.

## మలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గోనెగండ్ల ఆగస్టు 4 ప్రభాతవార్త:** ప్రస్తుత సీజన్‌లో అంటువ్యాధులు ఎక్కువగా ప్రభలుతాయి అందులో మలేరియా మొదటి కరం అని ఈ వ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి నూకరాజు అన్నారు. శుక్రవారం మలేరియా అధికారులు గోనెగండ్లలోని,ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం గ్రామంలోని వీధుల్లో పర్యటించారు. ఇండ్ల దగ్గర నీటి నిలువలు చేసుకున్న నీటి డ్రమ్ములను,నీటి తొట్టెలను వారు పరిశీలించారు. ఇంటి మహిళలతో మాట్లాడారు. నీటిని రెండు రోజులకంటే ఎక్కువగా నిలువ ఉంచుకోరాదని, నీటిలో దోమలు నిలువ ఉండకుండా చూసుకోవాలని అందులో దోమలు,ఈగలు గుడ్ల పెట్టి పిల్లలు పెంచే విధంగా ఉండకుండా రెండు రోజులకు ఒకసారి నీటిని చల్లివేయాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి రోజు స్నానం చేయాలని శుభ్రంగా ఉండాలని సూచించారు. అలాగే గోనెగండ్ల మండలంలో ఇప్పటి వరకు నాలుగు డెగ్యూ కేసులు నమోదు అయ్యాయని అందరికి వైద్యసేవలు అందుతున్నాయని వారి ఆరోగ్యం కుదుట పడిందని తెలిపారు. కావున ప్రజలు ఈ సీజన్ అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లారిన నీటిని తాగాలని కోరారు. ఏఎన్ఎం,ఆశావర్కర్లకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మలేరియా అధికారి సాయిబాబా,స్థానిక వైద్యులు రవళి,సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయండి

**కోవెలకుంట్ల,ఆగస్టు 4,ప్రభాతవార్త:** ఓటర్ల జాబితాలోని లోపాలు సవరించి ఇంటింటి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తహశీలుదారు పుష్పకుమారి కోరారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో బిఎల్ఓలతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈసందర్భముగా ఆమె మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సమయం తక్కువగా ఉందని మీకు అప్పగించిన సర్వే పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీలుదారు చంద్రశేఖర, బియల్ఓలు, విఆర్ఓలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు పరిష్కారం చూపండి

**పాములపాడు, ఆగస్టు4,ప్రభాతవార్త :** మండల పరిధిలో నెలకొన్న ప్రజాసమస్యలకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా॥ మనజీర్ జిలాని సామూన్‌కు రాష్ట్ర వక్ఫ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఒర్వు రామసుబ్బయ్య,మండల వైకాపా నాయకులు ముడియాల రమణారెడ్డి సోమవారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ వేంపెంట గ్రామం మధ్యలో నివ్వులవాగుపై తలపెట్టిన పవర్‌ప్లాంట్ అనుమతుల రద్దుపై జీవోలు జారీ చేయాలన్నారు. బానుముక్కల నుంచి వేంపెంట బీటి రహదారి అధ్వాన్నంగా మారిందని మరమత్తులు చేపట్టాలని కోరారు. వేంపెంట చెంచు కాలనీ ప్రజలకు వైద్యం అందించేందుకు ఆశావర్కర్‌ను నియమించాలన్నారు. పాములపాడు-ఇస్కాల గ్రామాల మధ్యలో భవనాశి నదిపై హైలెవల్ వంతెన నిర్మాణం,జూటూరు-కోల్స్ ఆనందాపురం గ్రామాల మధ్యలో కేసీ కెనాల్‌పై నిర్మాణంలో నిలిచిన వంతెన నిర్మాణం పనులను తక్షణమే పూర్తి ప్రజలకు రవాణ సౌకర్యాలు కల్పించాలని కోరారు. బానుముక్కల గ్రామానికి మంజూరు అయిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని కోరారు. మద్దూరు గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల సేకరణను తక్షణమే చేపట్టాలని కోరారు. మండల పరిధిలో నెలకొన్న చుక్కల భూముల సమస్యలకు పరిష్కారం చూపి రైతులకు ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌కు విన్నవించినట్లు వారు తెలిపారు.

## వైకాపా దౌర్జన్యాలకు ప్రజలే బుద్ధి చెప్పాలి

**వెలుగోడు, ఆగస్టు4,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పెరిగిపోతున్న వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ దౌర్జన్యాలకు ప్రజలే బుద్ధి చెప్పాలని శ్రీశైలం మాజీ ఎంఎల్ఏ బుడ్డారాజశేఖర్‌రెడ్డి అన్నారు. తెదేపా అధినేత నారాచంద్రబాబు నాయుడు పర్యటనలలో వైకాపా నాయకులు,కార్యకర్తలు చేస్తున్న దౌర్జన్యాలను నిరసిస్తూ శుక్రవారం వెలుగోడు పొట్టి శ్రీరాములు సెంటర్‌లో శ్రీశైలం మాజీ ఎంఎల్ఏ బుడ్డారాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసనలు తెలిపారు. తెదేపా నాయకులు మాట్లాడుతూ పుంగనూరులో ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్లిన తెదేపా అధినేత నారాచంద్రబాబు నాయుడుపై అడ్డుకునేందుకు రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు అడ్డుకొని దౌర్జన్యాలకు పాల్పడ్డారని వారు తెలిపారు.

## వైఎస్ఆర్ బీమా నగదు పంపిణీ

**చెట్నహళ్ళి(మంత్రాలయం),ఆగస్టు 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామానికి చెందిన శంకర్ అనేవ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు.మృతి చెందిన వ్యక్తి వైఎస్ఆర్ బీమాలో సభ్యుడైనందున వారి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంలో భాగంగా మృతి చెందిన వ్యక్తిభార్య ఈరమ్మకు రూ.10,000 గ్రామ సర్పంచ్ బెస్త అంజనేయులు చేతులమీదుగా శుక్రవారం అందజేశారు.వీరి కుటుంబానికి రూ.లక్ష మంజూరయ్యాయి.మిగిలిన నగదు ప్రభుత్వం బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందని సర్పంచ్ తెలిపారు.వీరివెంట వెల్ఫేర్ అసిస్టెంట్ వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం

**ఆలూరు,ఆగస్టు 4,ప్రభాతవార్త:** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి చంద్రావతి అన్నారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండల పరిధిలోని విరుపాపురం గ్రామంలో సూపర్‌వైజర్ చంద్రావతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల శిశువుకు అమృతంతో సమానమని ప్రసూతి ప్రసవించిన అత్యుత్తమ పౌష్టికాహారం నవజాత శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం రోగనిరోధక శక్తిని ప్రసాదించే జీవ ఔషధం ఎంతో విశిష్ట కలిగిన తల్లిపాలను ఎంతవయసు వచ్చేవరకు బిడ్డకు ఇవ్వాలి,ముర్రుపాలు ఎప్పుడు పట్టాలి తదితర అంశాలపై గర్భిణులు,బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోక సిద్ధమ్మ,ఏఎన్ఎం గోవిందమ్మ, అంగన్వాడి కార్యకర్తలు మంగళగౌరి,సరస్వతి, కామాక్షి, లక్ష్మమ్మ,లక్ష్మీదేవి,ఆశా వర్కర్ చిన్నఈరమ్మ,మహిళా పోలీస్ వై శ్రీలక్ష్మి,సచివాలయ ఏఎన్ఎం జానకి, గర్భిణులు,బాలింతలు తదితరులున్నారు.

## వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

**పెద్దకడుబూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:** పెద్దకడుబూరు మండలంలో దొడ్డిమేకల, పీకలబెట్ట, బాపులదొడ్డి, హాలిగనివి ఆయా గ్రామాల్లో బాలింతలకు,గర్భవతులకువైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను సర్పంచ్‌లు చంద్రశేఖర్,శివరామిరెడ్డి,మూలింటి లక్ష్మి,మూకారెడ్డి,మహాదేవ్,చిన్న మహాదేవ్ తదితరులు శుక్రవారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే పౌష్టికాహారం ద్వారా గర్భిణులు, బాలింతలకు పోష్టికాహారలోపం,రక్త హీనతలను అరికడుతుందన్నారు. వీటిని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల అంగన్‌వాడి కార్యకర్తలు,గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**బేతంచెర్ల,ఆగస్టు4,ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలం చెరుకులపాడు గ్రామానికి చెందిన ఎస్.బాషా(34)అనే వ్యక్తి పాముకాటు గురై కర్నూలులో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ షేక్షావలి తెలిపారు. వివరాల మేరకు చెరుకులపాడుకు చెందిన బాషా బేతంచెర్లలోని తన బంధువుల ఇంటికి ఈనెల 2వ తేదిన వచ్చాడు. ఇంటి వద్ద పాముకాటుకు గురికావడంతో చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా కోలుకోలేక మృతి చెందాడని మృతుడి సోదరుడు బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. మృతుడికి భార్యతోపాటు ఒక కుమార్తె ఉన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**చాగలమర్రి,ఆగస్టు4,ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండని బాలికలకు బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని ఆర్డీవో శ్రీనివాసులు,సీడీపీవో తేజేశ్వరిలు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో బాల్యవివాహాల నిరోధక చట్టం బేఠీ బచావో బేఠీ పడావో ఐసీడీఎస్ ఏర్పాటు సమావేశంలో వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని కావునా ప్రతిఒక ్కరు బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు. సమాజంలో బాలికల సంఖ్య తగ్గిపోతుందని అందువల్లనే లింగనిర్ధారణ నేరమని తెలిపారు. అమ్మాయిలు, అబ్బాలు ఇద్దరు సమానమేనని వారి ఇద్దరిని కూడా తల్లిదండ్రులు సమానంగా చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు హరినాథరావు, సుభద్రమ్మ, ఎంపిడివో మహబూబ్ దౌలా, ఈవోఆర్డీ సుదర్శన్‌రావు, సూపర్‌వైజర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర చికిత్స.. శిక్షణా సదస్సు

నంద్యాల, ఆగస్టు 04, ప్రభాతవార్త: మహిళా వైద్యులు, వైద్య సిబ్బంది అత్యవసర చికిత్సా సమయాల్లో సత్వరం చేపట్టాల్సిన చర్యలపై శుక్రవారం ఐఎంఏ మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణా సదస్సు నిర్వహించారు. భారతీయ వైద్యసంఘం నంద్యాల శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణా సదస్సుకు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా.జి.రవికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం మరియు మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు డా.నర్మదా, డా.నాగమణి, డా.మాధవి, డా.అరుణకుమారి నిర్వహించిన ఈసదస్సులో డా.జి.రవికృష్ణ మాట్లాడారు. వైద్యుల, ఆస్పత్రి సిబ్బందికే కాకుండా సాధారణ పౌరులకు కూడా అత్యవసర సమయాల్లో చేపట్టాల్సిన చర్యలు గురించి శిక్షణ ఇవ్వడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడాల్సిన వారవుతారన్నారు. అనస్థిషియా వైద్యుల సంఘం కార్యదర్శి డా.నాగ రాజారెడ్డి, అనస్థిషియా వైద్యులు డా.మాధవి, డా.మల్లీశ్వరి, డా.ప్రియదర్శిని, డా.శ్రీలక్ష్మి, డా.కవితలు మహిళా వైద్యులకు, ఆస్పత్రుల సిబ్బందికి అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. వైద్యులు డా.వసుధరాణి, డా.లక్ష్మీసౌజన్య, డా.కల్పనారెడ్డి, డా.సాయివాణి, డా.ధనలక్ష్మి, డా.సుసుమలతోపాటు వివిధ ఆస్పత్రుల వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడి పై రాళ్లదాడి సిగ్గుచేటు

**చాగలమర్రి,ఆగస్టు4,ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా పుంగనూరు పర్యటనకు వస్తున్నా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పై వైసీపీ అల్లరిమూకలు రాళ్లదాడికి పాల్పడడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ముల్లా అన్సర్ బాషా,నంద్యాల జిల్లా బీసీసెల్ స్పోక్‌పర్సన్ తల్లనాగరాజులు పేర్కొన్నారు. చాగలమర్రి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి చంద్రబాబు నాయుడి పై రాళ్లదాడికి నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడి పర్యటనలో వస్తున్న జనప్రభంజనాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు దాడులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు నాయుడు పుంగనూరు పర్యటనకు రాకూడదని వైసీపీ అల్లరిమూకలు ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చి పోలీసుల అండతో రాళ్ల దాడులకు పాల్పడడం దారుణమన్నారు. జడ్‌ప్లస్ క్యాటగిరీ భద్రత గల మాజీ ముఖ్యమంత్రికి భద్రత కల్పించాల్సిన పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం సరికాదన్నారు. ఒక ప్రతిపక్ష నేతకే ఇలా జరిగితే రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు జరగడం తీవ్ర అమానుషమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే వైసీపీకి చరమగీతం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొలిమి ఉసేన్‌వలి,కొలిమి షరీఫ్,మౌలాలి,అనిఫ్, ఖలీల్,షబూల్, గఫార్,అజీమ్, సుబ్బారావు,రామతీర్థం,భాస్కర్‌రెడ్డి,రమేష్,ఓబులేస్,మహబూబ్ బాషా,సంజీవరెడ్డి,చోటు,చిన్ని కృష్ణయ్య,ఉసేన్ పీరా,అస్రఫ్,లాలయ్య,బషీర్,లడ్డా తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాడులో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**మిడుతూరు, ఆగస్టు04, ప్రభాతవార్త ;** మండలంలోని గుడిపాడు గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం గోపూజ కుంకుమార్చన కార్యక్రమాలతో ముగిశయి. మూడు రోజులపాటు జయదేవానంద స్వామి ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, గ్రామపెద్దలు కొప్పుల శంకర్‌రెడ్డి, అర్చకులు చిదంబరయ్య, భజన మండలి సభ్యులు కె.లింగారెడ్డి, బూపనపాటి శంకర్‌రెడ్డి, వి.లక్ష్మన్న, ఎస్.ఎల్లస్వామి, ఎస్.లక్ష్మిరెడ్డి, జి.శ్రీనివాసులు, సుంకులమ్మ, రమణమ్మ, లక్ష్మిదేవితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమీక్షా సమావేశం

**కౌతాళం, ఆగస్టు04, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రారం గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో ఎంపీడీఓ సుబ్బరాజు, ఎంఈఓ-2 శోభారాణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వే, కన్సిస్టెంట్ రిథమస్, బయోమెట్రిక్ అటెండెన్స్, సచివాలయ సిబ్బంది పనితీరు, తదితర అంశాలపై సమీక్షించారు. విధుల పట్ల బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణా కార్యదర్శులు తిరుపతిభాయి, మమత, వెంకటేశ్వరమ్మ భాయి, ఉషారాణి, అమృత, సుమతి పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు అటంకం కలిగిస్తే చర్యలు

**నంద్యాల క్రైం, ఆగష్టు 4, ప్రభాతవార్తః** శాంతిభద్రతలకు ఏవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా శాంతిభద్రతలకు అటంకం కలిగించే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అదేశాల మేరకు ట్రాఫిక్‌పోలీసులు, సిఐ ఇస్మాయిల్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి శివశంకర్ అనే వ్యక్తి వెళ్తుండగా అదుపులోకి తీసుకోవడం జరిగిందని శుక్రవారం నంద్యాల సెకెండ్ క్లాస్‌మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నిందితునికి రెండు రోజులు జైలుశిక్ష విధించినట్లు తెలిపారు.

## నిత్యన్నదాన వితరణ పథకంకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు04,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు హైదరబాద్ వాస్తవ్యులు విన్నకొట సూర్య శంఖర శ్రీనివాస్ దంపతులు రూ.1,05,000/-ల విరాళమును దేవస్థానం విరాళాల కేంద్రం పర్యవెక్షకులు ఎ.నాగరాజుకు అందజేసారు. ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు. తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

## విద్యార్థి అదృశ్యం

**నంద్యాల క్రైం, ఆగష్టు 4, ప్రభాతవార్తః** నంద్యాల మండలం చాబోలుగ్రామానికి చెందిన గరిట చక్రయ్య 17 సంవత్సరాలు అనే విద్యార్థి అదృశ్యమయ్యారని నంద్యాల తాలూక పోలీసులు తెలిపారు. నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్నారు. కళాశాలకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదనితెలిపారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాలూకపోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తును వేగవంతంచేస్తున్నట్లు తెలిపాఉ.

## వెలగపూడి రామకృష్ణ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన రాయలసీమ సలాం

**బనగానపల్లె రూరల్, ఆగష్టు 4, ప్రభాతవార్తః** విశాఖతూర్పునియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును శుక్రవారం టిడిపి బనగానపల్లె నియోజకవర్గం ముస్లీం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా పార్టీ కార్యచరణపై ఎమ్మెల్యేతో చర్చించారు.

## వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయం

**నంద్యాల మున్సిపల్, ఆగష్టు 4, ప్రభాతవార్తః** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి విజయంఖాయమని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. శుక్రవారం పట్టణ శివారులోని నందమూరినగర్‌లో శుక్రవారం టిడిపినాయకులు ఫిరోజ్ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈక్రమంలో టిడిపి నాయకులు తాటికొండ బుగ్గరాముడు, మాజీ కౌన్సిలర్ మామిడి నాగరాజు అధ్వర్యంలో మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. నందమూరినగర్‌లోని ప్రతి గడప వద్దకు ఫిరోజ్ వెళ్లి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మీనిమ్యానిఫెస్టోలో భవిష్యత్తుకు గ్యాంరెంటీ కార్యక్రమంలోని అంశాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు విజయగౌరి, గోవిందనాయుడు, అన్వర్‌ఖాన్, గోపి, నాయక్, రాణా, తాటికొండ మహేష్, మల్లిఖార్జునరెడ్డి, సుధాకర్ ఇమాం ఉశేని, నరేష్, మస్తాన్, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ఇంటింటి సర్వేను సక్రమంగా చేయాలి

**- పత్తికొండ ఆర్డీఓ మోహాన్‌దాస్**

**వెల్దుర్తి,ఆగస్టు4,ప్రభాతవార్త :** ఓటర్ల ఇంటింటి సర్వేను సక్రమంగా చేయాలని పత్తికొండ ఆర్డీఓ మోహాన్‌దాస్ అన్నారు. మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం ఆయన ఇంటింటి ఓటర్ల సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి అవకతవకలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. చనిపోయిన వారి ఓట్లు, డబుల్ ఓట్లను గుర్తించాలన్నారు. వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డిటి ప్రసాద్‌రాజు, ఆర్ఐ మస్తాన్, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ రామచంద్రారెడ్డిని బర్తరఫ్ చేయాలి

**- టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్**

**బేతంచెర్ల,ఆగస్టు4,ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యయుతంగా ప్రతిపక్షనేతగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తాగునీటి ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం చేపడితే వైసీపీ రౌడీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాళ్లతో దాడి చేయించడం పై ప్రభుత్వం స్పందించి బర్తరఫ్ చేయాలని టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశీలకుడు కాటమయ్య, రాష్ట్ర కార్యదర్శి వలచల రామకృష్ణలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చంద్రబాబు నాయుడి పై జరిగిన రాళ్లదాడిని నిరసిస్తూ నినాదాలు చేస్తూ రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా సాగునీటి ప్రాజెక్టుల సందర్శన ముగించుకుని చిత్తూరు జిల్లాలోని పుంగనూరులో అడుగుపెట్టిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడి పై గుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు, వైసీపీ నాయకులు పోలీసుల పై సైతం దాడికి పాల్పడడం హేయమైన చర్య అని వారన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన సోదరులు చేసిన అక్రమాలు బయటపడతాయనే భయంతోనే ఇలాంటి రౌడీయిజానికి పాల్పడుతున్నారని వారన్నారు. పోలీసులు వారి పై కూడా దాడి జరిగినా డీజీపీ, ఎస్పీలు స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా గుండా మంత్రి, అతని అనుచరుల పై కేసులు నమోదుచేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జడ్‌ప్లస్ కేటగిరి సెక్యూరిటీ ఉన్నా ఒక నాయకుడి పై దాడులు జరిగితే పోలీస్ యంత్రాంగం ప్రేక్షకపాత్ర వహించడమేమిటని వారన్నారు. తక్షణమే స్పందించి రామచంద్రారెడ్డి పై కేసు నమోదుచేసి అరెస్ట్ చేసేంతవరకు జిల్లా వ్యాప్తంగా టీడీపీ శ్రేణులతోపాటు కలిసి వచ్చే అందరితో కలిసి ఆందోళనలను చేస్తామని వారు హెచ్చరించారు. ముందుగా మండల పరిధిలోని గూటుపల్లెలో మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరిలతో కలిసి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ జిల్లా బీసీసెల్ అధ్యక్షులు ఎ రమలనాయుడు, గౌరవ సలహాదారు తిరుమలేష్ చౌదరి, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్రనాయక్, పట్టణ సమన్వయ కమిటీ అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్, మాధవ్, రామ్మూర్తి, మధు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొమ్ము ప్రజలది...పేరు శిల్పాది

**- రేషన్ సరుకుల పంపిణి వాహనాలపై శిల్పా స్టిక్కర్లు**

**- అగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు ప్రజాసంఘాల నాయకులు**

**నంద్యాల, ఆగష్టు 4, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణంలో పేదలకు పంపణి చేసే నిత్యావసర సరుకుల పంపిణి వాహనాలపై శిల్పా స్టిక్కర్లుఉండడంతో పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజలకుఇంటి వద్దకు నిత్యావసర సరుకులుపంపిణి చేయాలన్న ఉద్దేశ్యంతో సివిల్‌సప్లయి శాఖ ద్వారా మీని ట్రక్కులను పంపిణిచేశారు. దీంతో పట్టణంలోని 42 వార్డుల్లో ఈ వాహనాలు సరుకులుపంపిణి కార్యక్రమం జరుగుతుంది అయితే ఇందులో కొన్ని వాహనాలకు శిల్పా స్టిక్కర్లు ఉండడంతో పలువురు అశ్చర్యానికి గురవుతున్నారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఈవిధంగా చేయడం ఎంతవరకు సమంజసం అని పలువురుమేధావులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కట్టే పన్నుల ద్వారా ప్రభుత్వం ఈవాహనాలను కొనుగోలు చేసి పంపితే ఎమ్మెల్యే శిల్పా తన వాహనాల అయినట్లు ఏవిధంగా స్టిక్కర్లు అంటిస్తారని పట్టణ ప్రజలు మండిపడుతున్నారు.

## పంటలను పరిశీలించిన డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు

**గడివేముల, ఆగస్టు04, ప్రభాతవార్త ;** మండలంలోని బిలకల గూడూరు గ్రామంలోని పత్తి, మొక్కజొన్న పంట పొలాలను శుక్రవారం జిల్లా ఏరువాక కేంద్రం, నంద్యాల ప్రిన్సిపల్ సైంటిస్ట్ సరళమ్మ, జిల్లా వనరుల కేంద్రం నంద్యాల ఏఓ ప్రభావతమ్మ పరిశీలించారు. ఈ మేరకు రైతులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ముఖ్యంగా సూక్ష్మ దాతువుల లోపం, తామర పురుగుల ఉధృతి కనుగొనడం జరిగిందన్నారు. సూక్ష్మధాతు లోప నివారణకు జింకు సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి, మెగ్నీసియం సల్ఫేట్ 8-10 గ్రాములు ఒక లీటర్ నీటికి, బొరాక్స్ ఒక గ్రాము ఒక లీటర్ నీటికి, ఐరన్ సల్ఫేట్ రెండు గ్రాములు మరియు ఒక గ్రాము నిమ్మ ఉప్పును కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. తామర పురుగు నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ. ఒక లీటర్ నీటికి పిచికారి చేయాలన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి, అధిక దిగుబడులు సాధించాలన్నారు. వీరి వెంట రైతులు, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

## మోసం చేస్తున్న ఎస్ఆర్‌కె కన్‌స్ట్రక్షన్ యాజమాన్యం

**ఆలూరు,ఆగస్టు 4,ప్రభాతవార్త :** ఎస్ఆర్‌కె కన్‌స్ట్రక్షన్ యాజమాన్యం కార్మికులను మోసం చేస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి నారాయణస్వామి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో కార్మికులతో కలిసి మాట్లాడుతూ ఆదోని నుండి చింతకుంట వరకు జాతీయ రహదారిని నిర్మిస్తున్న ఎస్ఆర్‌కె కన్‌స్ట్రక్షన్ కంపెనీ యాజమాన్యం నిర్మాణ పనుల కొరకు ఆలూరు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులతో పనులు చేయించుకుని 7నెలలుగా జీతాలు ఇవ్వకుండ కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. కార్మికులను మోసం చేసి వారి కడుపు మాడుస్తుందన్నారు. కన్‌స్ట్రక్షన్ కంపెనీలో ఇతర రాష్ట్ర కార్మికులకు వేతనాలు అందకపోగా ఆలూరు పట్టణంలో డబ్బులు అడుక్కొని వారి రాష్ట్రాలకు వెళ్లిపోయారన్నారు. ఇక్కడే ఉన్న కార్మికులకు జీతాలు ఇస్తామని ఆశలు చూపి చివరికి చేతులెత్తేశారన్నారు. కంపెనీ యాజమాన్యంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షాకీర్, క్రిష్ణ, కార్మికులు గోవర్ధన్, మధు, కృష్ణ, చత్రపతి, నరసప్ప, రవికుమార్, ఖాజావలి, రమేష్, శివకుమార్, రహేమాన్ తదితరులున్నారు.

## 7న బసిరెడ్డి కళాశాలలో మెగా జాబ్ మేళా

**నందికొట్కూరు,ఆగష్టు 4,ప్రభాతవార్త:** ఈ నెల 7వ తేదీన స్తానిక బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని కళాశాల కరస్పాండెంట్ వి.యన్.సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం కళాశాలలో జాబ్ మేళా పోష్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు జాబ్ మేళాలో 18 రకాల ప్రముఖ కంపెనీలలో 1646 పోష్టులు ఖాళీగా ఉన్నాయని, కావున ఎస్.ఎస్ఎస్సీ, ఇంటర్, డిప్లోమా, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బి.టెక్ ఎం.బి.ఏ. చదివిన వారు, ప్రస్తుతం డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు, పూర్వపు విద్యార్థులు, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సరళాదేవి, ప్రిన్సిపాల్ జాన్ ఏలిషాబాబు, చైర్మన్ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 10న తంగరడోనలో కూరగాయల మార్కెట్ వేలం

**ఆస్పరి,ఆగష్టు 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో దినసరి కూరగాయల మార్కెట్ వేలంను ఈ నెల 10వ తేదీన నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ శంకరమ్మ శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్ వేలంను ఈ నెల 10న స్థానిక ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో ఉదయం 11గంటలకు వేలంపాట నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వారు రూ.50వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు. వేలంపాటను దక్కించుకున్న వారు గ్రామ పంచాయతీ తీర్మాణం మేరకే డబ్బులు చెల్లించాలన్నారు.

## మందడి వెంకటేశ్వరెడ్డి మృతికి పలువురు నేతలు సంతాపం

**పగిడ్యాల, ఆగష్టు 4,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం వైసిపి నాయకుడు మందడి వెంకటేశ్వరెడ్డి మృతికి రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులు సంతాపం తెలిపారు. గురువారం మందడివెంకటేశ్వరెడ్డికి గుండెపోటు రావడంతో చికిత్సనిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. చికిత్సపొందుతూ మృతి చెందడంతో స్వగ్రామమైన పగిడ్యాలకు మందడివెంకటేశ్వరెడ్డి భౌతికకాయం తరలించారు. సమాచారం తెలియడంతో శుక్రవారం మాజీ ఎంఎల్‌ఏ లబ్బి వెంకటస్వామి, నంద్యాల జిల్లా టిడిపి మాజీ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ ఎక్కలదేవి ఐజయ్య, సీనియర్ నాయకులు చెరుకు అశోకరత్నం, జూపాడు బంగ్లా జెడ్పీటిసి పోచా జగదీశ్వరెడ్డి, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న, మండ్లెం మాజీ సర్పంచ్ రమణ, జెడ్పీటిసి పుల్యాల దివ్య మందడి వెంకటేశ్వరెడ్డి భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళ్లర్పించారు. అయన భార్య సుజాతరెడ్డి, కుమారుడు మందడి తరుణ్‌రెడ్డి, సోదరీమణులు లక్ష్మిదేవి, నిర్మలమ్మ, యశోదమ్మ, రాథమ్మలను ఓదార్చారు. మందడి మృతికి సంతాపంతోపాటు కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతిని తెలిపారు. చివరిసారిగా బందుమిత్రులు, గ్రామస్తులు మందడి వెంకటేశ్వరెడ్డి కన్నీటివీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మద్దూరు సర్వోత్తమరెడ్డి, రాయపు రామచంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డి, సుధాకరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రామలింగేశ్వరెడ్డి, కొణిదేల గోపాల్‌రెడ్డి, శివానందభారతీ, పెద్దిరెడ్డి భూషిరెడ్డి, భానుప్రసాద్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ షడ్రక్ ఆశయాలను సాధిస్తాం

**నందికొట్కూరు,ఆగష్టు 4,ప్రభాతవార్త:** నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలు చేసిన కామ్రేడ్ షడ్రక్ ఆశయాలను సాధిస్తామని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం స్తానిక పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ షడ్రక్ మూడవ వర్ధంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతు షడ్రక్ సిపియం రాష్ట్ర కమిటీ సపభ్యుడిగా, జిల్లా కార్యదర్శి, సిఐటియు జిల్లా కార్యదర్శిగా, కెవిపిఎస్ వ్యవస్థాపకుడుగా సుధీర్ఘ కాలం పాటు కార్మిక, కర్షక, దళితుల, సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు హానుమంతు, పి.పక్కీర్‌సాహెబ్, వేణుగోపాల్, నారాయణ, శ్రీనువాసులు, వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ్ పై ర్యాలీ

**పగిడ్యాల, ఆగష్టు 4,ప్రభాతవార్త :** పగిడ్యాల గ్రామపంచాయతీలో శుక్రవారం స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ్ 2923లో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అందుకు సంబంధించిన కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేశారు. అదేవిధంగా గోడ పత్రికలు అతికించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య, సూపరింటెండెంట్ నాగరాజు, సర్పంచ్ పెరుమాల శేషన్న , పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## అంకాళమ్మవారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు04, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## భూసార పరీక్షను బట్టి ఎరువులు వాడాలి

**చిలకలడోణ(మంత్రాలయం), ఆగసస్టు 4,ప్రభాతవార్త:**

మండలంలోని రైతులు భూసార పరీక్షలను బట్టి ఎరువులను వాడాలని తద్వారా అధిక దిగుబడులుసాధించవచ్చని జిల్లా జలవనరుల కేంద్రం ఏఓ నాగసరోజమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రస్తుతం పత్తిపంటలో ఎక్కువగా తెల్లదోమ, పచ్చదోమ ఉధృతంగా ఉన్నట్లు గమనించారు. ఈ దోమల నివారణకు వేపనూనె 5 ఎంఎల్, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా పొలంలో ఎకరాకు 10-20 పసుపు, ఎరుపు, నీలంరంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలన్నారు. మోనోక్రోటోఫపాస్ 1.6 ఎ ంఎల్, లీటర్ నీటికి, లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయడం ద్వారా ఈ దోమలను నివారించవచ్చన్నారు. లింగాకర్షక బుట్టలు ఎకరానికి 8 చెప్పున ఏర్పాటు చేయాలన్నారు. దీంతో గులాబీరంగు పురుగును నివారించవచ్చని తెలిపారు. పత్తిపంటలో ఉన్న ఎర్రతెగులును నివారించాలంటే 20:20:0:13, లేదా 28:28:0 లేదా 14:13:14 5 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమాదేవి, మంత్రాలయం ఏఓ గణేష్, ఏఈఓలు నరసింహుడు, రేఖామాధురి, విఏఏ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 316జె కాబినెట్ సెక్రెటరీగా ఎన్ వెంకటరామరాజు



**కర్నూలు విద్య, ఆగష్టు 4, ప్రభాతవార్త:** లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 316జె కాబినెట్ సె క్రెటరీగా లయన్ ఎన్ వెంకటరామరాజు నియామకం జరిగింది. శు క్రవారం కర్నూలు మౌర్యహోటల్‌లో జరిగిన జిల్లా 316జె జిల్లా కాబినెట్ సె క్రెటరీగా లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ విజయకుమార్‌రాజు లయన్ వెంకటరామరాజుచే జిల్లా కాబినెట్ సె క్రెటరీగా ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ రవీంద్రనాద్, ఏరియా లీడర్ సుధాకర్‌రెడ్డి, ఇతర జిల్లాల మాజీ గవర్నర్లు, జిల్లా గవర్నర్ నాగేశ్వరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం



**క్రిష్ణగిరి, ఆగస్టు4, ప్రభాతవార్త :** మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం అని ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం సమావేశ భవనంలో శు క్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుదామన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమకు తెలపాలని ఆ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంంలో ఎంపిడిఓ విశ్వమోహన్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సంపూర్ణ పోషణ సద్వినియోగం చేసుకోవాలి



**నందవరం, ఆగష్టు 4, ప్రభాతవార్త:** ప్రభుత్వం గర్భిణిలు, బాలింతలకు ప్రవేశపెట్టిన వైయస్ ఆర్ సంపూర్ణ పోషణ సమక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుచరిత పిలుపునిచ్చారు. శు క్రవారం మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో ఆర్డీటి కమ్యూనిటిహాల్‌లో సమావేశం నిర్వహించారు. వైయస్ఆర్ సంపూర్ణ టెక్ హోమ్ రేషన్ పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణిలు బాలింతలకు విలువలతో కూడిన పోషకాహారం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైయస్ఆర్ సంపూర్ణ టెక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని చేపట్టారని అంగన్‌వాడీ కార్యకర్తలు ఈకార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో బాలింతలు, గర్భిణి స్త్రీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అయాలు పాల్గొన్నారు.

# పోషకాహార కిట్లను బాలింతలు, గర్భవతులు వినియోగించుకోవాలి



**మంత్రాలయం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బాలింతలకు, గర్భవతులకు ప్రభుత్వం వైఎస్ఆర్ పోషకాహార కిట్లను పంపిణీ చేస్తుందని కావున బాలింతలు, గర్భవతులు తప్పకుండా వీటిని తీసుకొని వినియోగించుకోవాలని వైసిపి యువజన నాయకులు విఖ్యాత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో ఉన్న బాలింతలకు, గర్భవతులకు వైఎస్ఆర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు రకాల పోషకాహార కిట్లతో పాటు బియ్యం, కందిపప్పు, కోడిగుడ్లు ఇంటికి వెళ్ళి ఇవ్వడం అభినందనీయమన్నారు. కాబట్టి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని బాలింతలు, గర్భవతులు తప్పకుండా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ జానకి, వాలంటీర్ వినోద్, నాగన్న, నరసన్న, సుధాకర్, కిషోర్, గ్రామ సేవకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై డీఎల్, ఆర్‌సీ కార్డులు రావు ; ఎంవీఐ సిసిరాదీప్తి



**ఆదోనిటౌన్, ఆగస్టు04, ప్రభాతవార్త ;** రవాణాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఇక నుంచి డ్రైవింగ్ లైసెన్సు, వాహనాల ఆర్‌సీ కార్డులు రావని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సిసిరాదీప్తి తెలియజేశారు. ఈ మేరకు స్థానిక ఆర్టీఓ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మై పరివాహన్, డీజీలాక్ యాప్‌ల ద్వారా డీఎల్, ఆర్‌సీలు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఒకవేళ వాహనాలు తనిఖీ చేసేటప్పుడు యాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్న వాటిని చూపిస్తే సరిపోతుందన్నారు. డీఎల్, ఆర్‌సీ అప్లై చేసే వారికి కార్డులు ఇవ్వనందుకు రూ.250 ఫీజులో తగ్గించడం జరిగిందన్నారు. డీఎల్, ఆర్‌సీలు రాని వాహనదారులు యాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

# శివాలయం నిర్మాణంకోసం నిధుల మంజూరు కోసం టిటిడి చైర్మెన్‌కు వినతిపత్రం



**పగిడ్యాల, ఆగస్టు 4, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం యం.గణపురం గ్రామంలో శివాలయం నిర్మాణం కోసం నిధుల మంజూరు కోసం గ్రామ మాజీ సర్పంచ్ ఎల్ల నాగమ్మ శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మెన్ వైవి సుబ్బారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు ఎల్ల నాగమ్మ తెలిపారు. మాజీ సర్పంచ్ ఎల్ల నాగమ్మ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మెన్ వైవి సుబ్బారెడ్డి శివాలయం నిర్మించుకొనేందుకు స్థలం గ్రామంలోఅమోదయోగంగా ఉందా అనీ ప్రశ్నించగా ఉందని సమాధానం ఇచ్చామన్నారు. స్పందించిన వైవి సుబ్బారెడ్డి బోర్డు సమావేశంలో చర్చించి శివాలయంనిర్మాణం కోస ం నిదులు మంజూరు చేస్తామనీ చెప్పారనీ యం.గణపురం మాజీ సర్పంచ్ ఎల్ల నాగమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం



**ఆదోని, ఆగస్టు 4, ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక కార్యాలయంలో సిపిఐ పట్టణ, మండల సమితి ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె అజయ్‌బాబు, ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె లక్ష్మారెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ సుదర్శన్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఓబి నాగరాజులు హాజరై మాట్లాడారు. పేదప్రజల ఆశాజ్యోతి కార్మిక నేత, సిపిఐ సీనియర్ నాయకులు కీ.శే కామ్రేడ్ ఓ బాలనాగన్న జ్ఞాపకార్థం ఇస్విరోడ్డులో హిందూస్మశాన వాటిక దగ్గర నిర్మించినటువంటి స్థూప ఆవిష్కరణ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలు, కార్మికులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులను కోరారు. స్థూప ఆవిష్కరణ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పి రామచంద్రయ్య, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్పలు ముఖ్య నాయకులుగా పాల్గొననున్నట్లు తెలిపారు. కీ.శే కామ్రేడ్ బాలనాగన్న చేసిన సేవలు మరువలేనివన్నారు. తుదిశ్వాస వదిలేవరకు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ యువనాయకులు, కార్యకర్తల ను తయారుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి వెంకన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, విజయ్, ప్రజా సంఘాల నాయకులు షేక్షావలి, గుడిసెలు ఈరన్న, కొత్తూరు గంగన్న, హుసేని, నాగరాజు, నంది వాహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.8లక్షల20వేలు మార్కెట్ వేలం



**ఆస్పరి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ పంచాయతీలో సర్పంచ్ వెంకటేష్ అధ్యక్షతన శుక్రవారం మార్కెట్ వేలం నిర్వహించారు. ఈ కూరగాయల మార్కెట్ వేలంపాటను చిన్న హోతూరు ఈరన్న రూ.8లక్షల 20వేలకు పాటపాడి దక్కించుకున్నారు. ఈ వేలంపాటకు పత్తికొండ ఇంచార్జ డిఎల్‌పిఓ ప్రకాష్ నాయుడు పాల్గొన్నారు. ఈ వేలంపాటలో ఐదుమంది పాటదారులు పాల్గొన్నారు. పోటాపోటీగా సాగిన ఈ వేలంపాటను ఈరన్న రూ.8లక్షల20వేలకు పాటపాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఈఓఆర్‌డి సూర్యనరసింహారెడ్డి, సర్పంచ్ వెంకటేశులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న దేవాలయాలు, గ్రామ అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ తీర్మాణం మేరకు వేలంపాటలో వచ్చిన నగదును 50శాతం కేటాయిస్తామన్నారు. మిగిలిన 50శాతాన్ని గ్రామపంచాయతీకి జమచేస్తామన్నారు. గ్రామ పంచాయతీ నిబంధనల మేరకే వేలంపాట దక్కించుకున్న కాంట్రాక్టర్ నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నబీరసూల్, చిగిలి-2సచివాలయ కార్యదర్శి నాగమణి, వైసిపి నాయకులు డీలర్ సోమన్న, గ్రామపెద్దలు భాస్కర్‌రెడ్డి, సేతువాహనరెడ్డి, శేషాద్రినాయుడు, వెంకటేష్, తలారి భీమన్న, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

# పంచాయతీలకు వచ్చిన నిధులపై ఆరా



**కర్నూలు రూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** కోడుమూరు నియోజకవర్గంలోని నందన పల్లి, గార్గేయపురం, దిగువపాడు, పడిదం పాడు, శివరాంపుర, పూడూరు, గొందివర్ల, దేవమాడ, తాండ్రపాడు, పంచలింగాల గ్రామాల సర్పంచ్‌లను కోడుమూరు నియోజకవర్గ బిజెపి ఇంచార్జ మీసాల ప్రేమ్‌కుమార్ నేరుగా కలిసి వారి పంచాయతీలకు వచ్చిన నిధుల గురించి ఆరాతీయడం జరిగింది. ఈ సందర్బంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ మాకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రూ.45లక్షల నుండి రూ.1కోటి వరకు మా అకౌంట్‌లో పడిన నిధులను మాకు తెలియకుండానే మా అకౌంట్ నుండి ఇతర అకౌంట్‌కు రాత్రికి రాత్రే మార్చుకోవడం జరిగిందన్నారు. అయితే మా గ్రామ ప్రజల సమస్యలు తీర్చుటకు మా వద్ద ఎలాంటి నిధులు లేకపోవడంతో ప్రజలతో నానా మాటలు పడాల్సి వస్తుందన్నారు. అందుకే మేము గడప గడపకు కార్యక్రమానికి కూడా వెళ్లలేకపోయామన్నారు. మా అకౌంట్‌లో నుంచి నిధులను మళ్లించడం మమ్మల్ని చిన్నచూపుచూసి అవమానించడంతో చాలా ఆత్మక్షోభకు గురయ్యామని తెలిపారు. గత నెలలో కర్నూలు పర్యటనకు వచ్చిన బిజెపి నూతన అధ్యక్షురాలు పురందేశ్వరికి మాగోడును వెళ్లబుచ్చామని తెలిపారు. మా సమస్యల మీద పోరాడితే మేము మీ వెంట ఉండి మీకు సహకరిస్తామని చాలామంది ఆవేదనతో చెప్పడంతో వారిని ఓదార్చి వారికి అండగా ఉంటామని ఆమె హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు అసెంబ్లీ కన్వీనర్ సద్దల మధుకిషోర్, కర్నూలు రూరల్ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, రాజు, 53పోలింగ్ బూత్ అధ్యక్షుడు రవి, కర్నూలు రూరల్ మండల ఎస్‌సి మోర్చ అధ్యక్షులు బాల్చంద్, ప్రధాన కార్యదర్శి దుబ్బన్న పాల్గొనా న్నరు.

# హంద్రీనదిని వదలని అగ్రసేని రియల్టర్



**కల్లూరు, ఆగష్టు 4, ప్రభాతవార్త:** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అగ్రసేని రియల్ ఏస్టేట్ సంస్థ అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని రాయలసీమ యువజన విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా యువజన విద్యార్థి నాయకులు వివి నాయుడు, కె రవికుమార్, రంగమునినాయుడులు మాట్లాడుతూ కర్నూలు నడిబొడ్డున పారుతున్న హంద్రీనదిలో కల్లూరు రెవిన్యు విటల్‌నగర్-2లో అగ్రసేని రియల్ ఏస్టేట్ సంస్థ అక్రమ నిర్మాణాలు చేయడం దారుణమన్నారు. సర్వేనం.470-బిలో నిర్మాణాలు చేశారన్నారు. హంద్రీనది భూమిని ఆక్రమించి నిర్మాణాలుచేసి సామాన్యులకు అమ్మి సొమ్ముచేసుకుంటున్నారన్నారు. గతంలో స్పెషల్ టీమ్ ఎంక్వరీచేసి అక్రమాలు వాస్తవమేనని స్పెషల్ టీం తెలిపిందన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చాలని కలెక్టరు కూడ రెండు నెలల కిందట ఆర్డర్ ఇవ్వడం కూడ జరిగిందన్నారు. అయితే అగ్రసేని వారు హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు ఉత్తర్వుల మేరకు నే రీ ఎక్సా మినేషన్ చేశారన్నారు. అక్రమాల్లో అగ్రసేని రియల్టర్ అరితేరారు అన్నారు. ఇలాంటి అక్రమార్కులు హంద్రీనదిని అక్రమించుకుంటూ పోతే నదిప్రవాహానికి ఇబ్బంది ఏర్పడి వరదలు సంభవించి ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కోర్టు మూడు వారాలు మాత్రమే గడువు ఇచ్చిందన్నారు. అధికారులు తక్షణమే అక్రమ కట్టడాలను కూల్చాలన్నారు. నాయకులు పి జి వెంకట్, అశోక్‌లు మాట్లాడుతూ అగ్రసేని రియల్టర్ హంద్రీనది బఫర్‌జోన్‌లో ఏకంగా 40 ఇండ్లకు పైగా అక్రమ నిర్మాణాలు చేశారన్నారు. అందులో కొన్ని ఇండ్లకు మున్సిపల్ అధికారులు తప్పుడు అనుమతులు ఇచ్చారన్నారు. తప్పుడు పత్రాలకు అనుమతులు మున్సిపల్ అధికారులు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చకపోతే అందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కొర్ర మధు, వసంత్, కిరణ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్బి నీ అనుచరులను అదుపులో పెట్టుకో



**నందికొట్కూరు, ఆగష్టు 4, ప్రభాతవార్త:** లబ్బి వెంకటస్వామి నీ అనుచరుల ఇష్టానుసారంగా అవమానకరంగా మాట్లాడుతున్నారు వారిని అదుపులో పెట్టుకో లేక పోతే తీవ్ర పరిణామలు ఉంటాయని తెలుగుదేశం ఎస్సీ సెల్ ఆర్గనై జింగ్ సెక్రటరీ జయసూర్య హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి దళితుడైన నేను రాజకీయంగా ఎదుగుతుంటే దళితుడైన లబ్బి జీర్ణించుకోలేక పోతున్నాడని, మండ్లెం మాజీ సర్పంచ్ రమణ మరి కొంత మంది లబ్బి వర్గీయులు నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని, నేను మాండ్ర శివానందరెడ్డి గాసగాడినని విమర్శించడం తగదని నాది అల్లూరు గ్రామం అని మొదటి నుండి శివానందరెడ్డి అనుచరుడిగా ఉన్నానని, ఇంతటితో దీనిని వదిలి పెట్టాలని, నీకు చేతనైతే నీవు ఏ పార్టీ నుండి అయిన టికెట్టు తెచ్చుకో మా తడాక చూపిస్తామని ఆయన సవాలు విసిరాడు, ప్రజలు నిన్ను మండ్లెం సర్పంచ్‌గా గెలిపిస్తే నీవు ఏమి చేశావో ప్రజలకు తెలుసునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు షకీల్ అహమ్మద్, న్యాయవాది జాకీర్‌హుశ్సేన్, తిరుపాలు, శేఖర్, సలాం తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగస్ఫూర్తితో జిల్లా సమగ్రాభివృద్ధికై పోరాడుతాం



**దేవనకొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త :** పేదల కోసం..బడుగు, బలహీన వర్గాల కోసం..తమ జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసి అసువులు బాసిన త్యాగధనులైన పత్తికొండ మాజీ శాసనసభ్యులు ఈశ్వర్‌రెడ్డి, సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి షడ్రక్‌ల స్ఫూర్తితో జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు సాగు, తాగునీరు మౌలిక సదుపాయాల కోసం పోరాడుతామని సిపిఎం జిల్లా నాయకులు బి వీరశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో కామ్రేడ్ ఈశ్వర్‌రెడ్డి 44వ వర్థంతి, షడ్రక్ మూడో వర్థంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో వారికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరుల చిత్రపటాలకు సిపిఎం నాయకులు యూసుఫ్‌భాషా, బండ్లయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ ప్రజాసేవకే తమ జీవితాల్ని త్యాగం చేసిన ఈశ్వర్‌రెడ్డి, షడ్రక్‌ల స్ఫూర్తితో మన ప్రాంత అభివృద్ధి కోసం పోరాడుదామన్నారు. దేవనకొండ మండలంలో ప్రతి ఎకరాకు నీరు అందించాలనే పద్ధతుల్లో సిపిఎం పార్టీ ఉద్యమిస్తుందన్నారు. అనేక వనరుల అవకాశాలు ఉన్నా పాలకుల నిర్లక్ష్యం ప్రకృతి నిరాధారణతో నిత్యం మండలం కరువు, కాటకాలతో గురవుతుందని సాగునీరు రావడమే కరువుకు ఏకైక పరిష్కార మార్గమని సాగునీటి సాధన కోసం సిపిఎం పార్టీ చేసే ఉద్యమాల్లో ప్రజలంతా కలిసి రావాలని ఆయన కోరారు. రంగన్న, రాముడు, రాయుడు, రంగడు, సుధాకర్, బలరాముడు, తిమ్మప్ప, విశ్వనాథ్ పాల్గొన్నారు.

# వైయస్ఆర్ లైఫ్‌అచ్యూవ్‌మెంటు అవార్డులకు ధరఖాస్తుల ఆహ్వానం

**నంద్యాల, ఆగష్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి ఏడాది వివిధ కళారంగాల్లో తమ ప్రతిభనుచాటుకొని పేదలకు సేవలు అందించే కార్యక్రమంలో అత్యున్నతస్థాయి అవార్డు అయిన వైయస్ఆర్ అచ్యువ్‌మెంట్ అవార్డులకు ధరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు రాష్ట్ర క్రీడాకార సంస్థ అధ్వర యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహిసు_న్నట్లు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ నిర్వాహకులు రాజు పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలోని క్రీడాకారులు వివిధ రంగాల్లోని నిష్ణాతులైన వారు 2023 సంవత్సరానికి అవార్డుల ప్రధానానికి ధరఖాస్తులు అహ్వానిస్తున్నారు. కళలు, సామాజిక సేవ, సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ట్రేడ్ అండ్ ఎద్యుకేషన్, పబ్లిక్ అఫైర్స్, సివిల్‌సర్వీసెస్, క్రీడలు తదితర రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన వారు ధరఖాస్తులకు అర్హులు. స్వచ్ఛంద సేవా సంస్థలు, సొసైటిలు కూడ దరఖాస్తులుచేసుకోవచ్చు. తమ ప్రతిభను ఒక పేజిలో క్లుప్తంగా తెలియజేస్తు ఇన్సి సెంటివ్స్.స్కీమ్స్ ఈమెయిల్ చేయాలని కోరారు. ఈనెల 20వ తేదిలలోపల ధరఖాస్తులు పంపాలని కోరారు.

# చంద్రబాబు కాన్వాయ్ పై దాడి హేయమైన చర్య



**పత్తికొండ, ఆగస్టు4, ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడి కాన్వాయ్ పై దాడి చేయడం హేయమైన చర్యని అని చంద్రబాబు నాయుడు ఆదేశిస్తే వైసీపీ నాయకులు బహిరంగంగా తిరిగే పరిస్థితి ఉండదని టీడీపీ నాయకులు అశోక్ కుమార్, రామానాయుడు, సోమ్లునా యక్, గుడిసె నరసింమయాదవ్‌లు హెచ్చరించారు. దాడికి నిరసనగా పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు ప్రజలు పెద్దఎత్తున వస్తుండడంతో వైసీపీ వారు జీర్ణించుకోలేక దాడులకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయానని, రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందన్నారు. సైకో ముఖ్యమంత్రి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు పరుస్తున్నారని అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుపరచడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని వారు అన్నారు. టీడీపీ వస్తున్న ప్రజాదరణను చూసి అధికార పార్టీ వారు జీర్ణించుకోలేక దాడులకు పాల్పడుతున్నారన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ పాదయాత్ర చేసినప్పుడు ఒక్క ఘటన కూడ జరగకుండా బందోబస్తు కల్పించినట్లు వారు గుర్తు చేశారు. కాని ఇప్పుడు అధికార వైసీపీ ప్రభుత్వం టీడీపీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని వారు అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృమైతే వైసీపీకి గట్టిగా బుద్ది చెప్పేందుకు టీడీపీ కార్యకర్తలు సిద్దంగా ఉన్నారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కనకదిన్నె శ్రీనివాసులు, మునినాయుడు, ఉరుకుంద యాదవ్, రామాంజనేయులు, హోసూరు ఆంజనేయులు, హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మహిళలపై హింసను ప్రోత్సహించేలా వ్యవహరిస్తున్నాయని



**ఆలూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** మహిళలపై హింసను అరికట్టాల్సిన ప్రభుత్వాలు హింసను ప్రోత్స హించేలా వ్యవహరిస్తున్నాయని అఖిలభారత మహిళా సంఘం(ఐద్వా)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి ఆరోపించారు. శుక్రవారం మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని ఐద్వా ఆద్వర్యంలో జూలై 28న శ్రీకాకుళంలో ప్రారంభమైన పోరుయాత్ర నేడు కర్నూలు జిల్లా ఆలూరు మండలానికి చేరుకుంది. ఈ పోరుయాత్రకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటియు, గ్రామ పంచాయతీ కార్మికులు సంఘీభావం తెలుపుతూ స్వాగతం పలకడం జరిగింది. అంబేద్కర్ సర్కిల్ నందు నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఏపి మోడల్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభకు ఐద్వా మండల కార్యదర్శి శేఖున్‌బీ అధ్యక్షత వహించారు. ముందుగా కళాకారులు కళా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. సభనుద్దేశించి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలోనూ మహిళలపై హింసాకాండ రోజురోజుకు పెరుగుతుందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు సైతం మహిళలపై వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు మద్యాన్ని నియంత్రించి మహిళల కళ్లల్లో ఆనందాన్ని నింపుతానని ప్రకటించారన్నారు. నేడు మద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పాలన సాగించడం వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహిళలపై జరుగుతున్న హింసాకాండకు, అత్యాచారాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలలో మహిళలు ఎక్కువగా పాల్గొనాలన్నారు. ఆగస్టు 8న పోరుయాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభకు వేలాదిమంది మహిళలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఐద్వా రాష్ట్ర సహాయ ఉపాధ్యక్షురాలు అలివేలమ్మ, సావిత్రి, జిల్లా అధ్యక్షురాలు అరుణ, గౌరవ అధ్యక్షురాలు ధనలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ, కోశాధికారి పిఎస్ సుజాత, మండల అధ్యక్షురాలు రత్నమ్మ, గౌసియాబీ, రాధమ్మ, సిఐటియు నాయకులు కెపి నారాయణస్వామి, షాకీర్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు గిరిమూర్తి, ఉమేష్ తదితరులున్నారు.

# గర్బవతులు, టెకేహోం రేషన్‌ను సద్వినియోము చేసుకోండి-గార్లపాటి



**వల్లంపాడు(కోవెలకుంట్ల)అగస్టు 4, ప్రభాతవార్త :** గర్బవతులు, బాలింతలు టేక్‌హోం రేషన్ పథకము సద్వినియోగము చేసుకోవలాని వల్లంపాడు ఉపసర్పంచు గార్లపాటి జగదీశ్వరరెడ్డి చెప్పారు. శుక్రవారము వల్లంపాడు అంగన్‌వాడీ సెంటరు నందు బాలింతలకు, గర్బవతులకు రేషన్ పాలు నూనె, తదితర వస్తువును ఉపసర్పంచు గార్లపాటి జగదీశ్వరరెడ్డి పంపినీ చేశారు ఈసందర్భముగా అయన మాట్లాడుతూ గతంలో అన్ని అంగన్‌వాడీ సెంటర్లలో గర్బవతుల, బాలింతలు అంగన్‌వాడీ సెంటరులోనే బోజనము చేసి వచ్చేవారు కాని దానిని ప్రభుత్వం మార్చి వేసి టెక్‌హోం రేషన్ అనే పథకాన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. దీని ద్వారా బాలింతలు, గర్బవతులకు అందించే వస్తువులు ఇంటికి తీసుకుని వెళ్లవచ్చని చెప్పారు. ఇందులో బాగంగా 3కిల్లో బియ్యము, ఒక కేసి కందిపప్పు, 50గ్రాముల అయిల్, 5లీటర్ల పాలు, 25కోడిగ్రుడ్లు, పోషక పదార్థాలు రాగిపిండి, 2కేజిలు అటుకుళ్ల ఒక కేజి, 250గ్రాములు ఖర్జూరాలు, 250గ్రాముల బెల్లం, 250గ్రాముల ఉప్పు, ఇవ్వడముయ జరిగిందని చెప్పారు. దానిని వారు సద్వినియోగము చేసుకోవాలని అయన కోరారు. ఈకార్యక్రమంలో ఎయన్‌యం అనిత, హెల్త్‌యంయల్పఎచ్‌పి దామోదరు, అంగన్‌వాడీ వర్కరు ఎ.సరోజినీదేవి, అశా వర్కరుదస్తగిరమ్మ, అయా నాగమ్మ గర్బవతులు బాలింతలు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలి



**పత్తికొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త :** చిరుధాన్యాల సాగును ప్రోత్స హించాలని వ్యవసాయాధికారి వెంకటరాముడు అన్నారు. మండల పరిధిలోని హోసూరు గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ ఏఓ డిటిసి మాధురి, హేమలతలు మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాల పంటలు జొన్న, సజ్జ, రాగులు, మినుములు పండించాలని రైతులకు చెప్పారు. అలాగే చిరుధాన్యాలు పండించే సాగు విధంగా గురించి రైతులకు వివరించారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సేంద్రీయ ఎరువులను వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. పంట మార్పిడి పద్దతిని పాటించాలన్నారు. అలాగే పంటనమోదు, కౌలురైతుకార్డుల గురించి ఏఓ వెంకట్రాముడు వివరించారు. ఈ కార్యక్రమంలో స్వప్న, బిటిఎం, ఆత్మ కర్నూలు వారు వ్యవసాయ విస్తరణ అధికారి రియాజ్ భాషా ఏఈఓ, విహెచ్ఏ శివ, విఏఏ రమేష్, రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఇంటింటి ఓటర్ల సర్వే వేగవంతం చేయండి



**చాగలమర్రి, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఈనెల 13వ తేది వరకు ఓటర్ల ఇంటింటి సర్వేను పూర్తి చేయాలని బీఎల్‌వోలకు నంద్యాల ఆర్డీవో ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు తెలిపారు. ఆయన శుక్రవారం స్తానిక ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మొత్తం 2,26,104 మంది ఓటర్లు, 295 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. 2024 ఎన్నికలకు ఓటర్ల జాబితాను సిద్దం చేసేందుకు ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఇంటింటి ఓటర్ల సర్వే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. చాగలమర్రి మండలంలో 17,406 కుటుంబాలు ఉన్నాయని మండలంలో ఓటర్ల సర్వే నిర్వహించేందుకు 52 మంది బీఎల్‌వోలను నియమించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పురుష ఓటర్లు ప్రతి 1000 మందికి మహిళ ఓటర్లు 1018 మంది ఉన్నారని అదే జనాభా లెక్కల్లో ప్రతి 1000 మంది పురుషులకు 918 మంది మహిళలు ఉన్నారన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి పేర్లు, వివాహమైన యువతుల పేర్లను తొలగించకపోవడం వల్ల కొంత మంది రెండ్లు ఓట్లు నమోదు కావడం వలనే ఈ తేడా వస్తుందన్నారు. ఇంటింటి సర్వేలో ఇలాంటి పేర్లను తొలగించడానికి ప్రతి రాజకీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నియమించిన బూత్‌లెవల్ ఏజెంట్లు, బీఎల్‌వోలతోపాటు సర్వేలో పాల్గొని నివాసంలేని వారిని, చనిపోయిన వారిని గుర్తించి వారి పేర్లను తొలగించడం జరుగుతుందన్నారు. బూత్‌లెవల్ ఏజెంట్లు జాబితా మాకు ఇంకా అందలేదన్నారు. అలాగే ఇప్పుడు కొత్తగా నమోదుచేసుకున్న వారి పేర్లను ఎన్నికల కమిషన్ అక్టోబర్ నెల 13వ తేదిన ముద్రించే జాబితాలో చేరుస్తారన్నారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన వారు సర్వేలో కొత్తగా ఓటు నమోదు చేయడానికి ఫారం-6ను ఇవ్వాలన్నారు. ఒకే ఇంటి నంబర్‌లో 18 ఓట్లు జాబితాలో నమోదైనట్లు తమ దృష్టికి వచ్చిందని తహసీల్దార్ సుభద్రమ్మ, వీఆర్వోలు సర్వేలో పరిశీలించి వాటిలో ఏమన్న తప్పులు ఉంటే సరిదిద్దాలన్నారు. ఇంటింటి ఓటర్ల సర్వే కార్యక్రమానికి బీఎల్‌వోలు ఖచ్చితంగా విధులకు హాజరుకావాలని సర్వే వివరాలను బీఎల్‌వోలకు ఇచ్చిన ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తహసీల్దార్ హరినాథ్, చాగలమర్రి తహసీల్దార్ సుభ ద్రమ్మ, ఎంపిడివో మహబూబ్ దౌలా, ఈవోపీఆర్డీ సుదర్శన్‌రావు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# షద్రక్ రాజయ్య ఆశయాల కోసం పనిచేద్దాం - సీపీఎం



**బేతంచెర్ల, ఆగస్టు 4, ప్రభాతవార్త:** కమ్యూనిస్ట్‌యోధులు టి.షడ్రక్, భద్ర చలం మాజీ ఎమ్మెల్యే రాజయ్య కామ్రే డ్ సున్నం రాజయ్యల ఆశయాల కోసం పనిచేద్దామని సీపీఎం నాయకులు సాధిక్ హుస్సేన్, పట్టణ ప్రధాన కార్య దర్శి వై.బి.వెంకటేశ్వర్లు పిలుపుని చ్చారు. ముందుగా స్తానిక లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో సీపీఎం పార్టీ కమిటీ సభ్యుడు రామాంజనేయులు అధ్యక్షతన షడ్రక్, రాజయ్యల మూడవ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సీపీఎం పార్టీ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు యల్లయ్యలు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా సీపీఎం పార్టీ ఉద్యమంలో కామ్రేడ్ షడ్రక్ సేవలు పార్టీ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయన్నారు. ప్రజల కోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడని వ్యక్తి షడ్రక్ అని కొనియాడారు. షడ్రక్ కర్నూలు జిల్లా పార్టీ కార్యదర్శిగా ఉన్నప్పుడు అనేక భూపోరాటాలను చేసి కేసులను సైతం లెక్కచేయకుండా దళితుల కోసం జిల్లా వ్యాప్తంగా సైకిల్‌యాత్ర చేసిన వ్యక్తి అని ఆయన అన్నారు. దళితుల సమస్యలను తీర్చాలని ప్రభుత్వం పై అనేక రకాల పోరాటాలను చేసిన వ్యక్తి అని కొనియాడారు. పార్టీ సభ్యులు మద్దిలేటిస్వామి, వెంకటరమణ, భాస్కర్ నాయక్, వెంకటరాముడు, రామళ్లకోట బాషా, విష్ణు, రామచంద్రుడు, మధులతోపాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనపై బిజెపి సిగ్గుపడాలి

**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 4, ప్రభాతవార్త:** దేశంలో బిజెపి అరాచకాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని మణిపూర్‌లో గిరిజనులైన క్రైస్తవ కుకీలపై దాడులు, హత్యాచారాలు జరగడం చుస్తుంటే ప్రధాన నరేంద్రమోధీ రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చ క్రవర్తిలాగ ఫీడేలు వాయించినట్టు ప్రధాని మౌనం వహించడం సిగ్గుచేటని కాం గ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాసరి చింతలయ్య పేర్కొన్నారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ప్రతిపక్షలాన్ని ముక్తకంఠంలో మణిపూర్ ఘటనపై పట్టుబడుతుంటే తెలుగు రాష్ట్రాల్లో ఉన్న వైసీపీ, టిడిపి ఎంపీలు ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. క్రైస్తవులపై దాడులు, హింసా కాండ జరుగుతుంటే మనకు ఏమి పట్టనట్టు వ్యవహారించడం దుర్మార్గమని పేర్కొన్నారు. క్రైస్తవులకు, దళితులకు మేనమామ అని చెప్పుకునే ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రైస్తవులపై మణిపూర్‌లో దాడులు ,హింసాకాండ జరుగుతుంటే ఏమి పట్టనట్టు వ్యవహారించడం దుర్మార్గమైన చర్య అన్నారు. రాబోయే రోజుల్లోకాంగ్రెస్ పార్టీ దేశంలో ఉండే అన్నిప్రతిపక్షాలను కలుపుకొని తీవ్ర ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతుందని దాసరి చింతలయ్య పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలను మార్చేశక్తి ఉపాధ్యాయులకు కూడ ఉంటుంది



**నంద్యాల విద్య, ఆగష్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల కక్షపూరిత దోరణిగా వ్యవహారిస్తుం దని గత నాలుగు సంవత్సరాల కాలంలో విద్యావ్యవస్థ పతనానికి దారితీసిందని జీతాల కోసం కలెక్టరు కార్యాల యం ఎదురుగా నిరసన ప్రదర్శించడం దురదృష్టకరంగా భావిస్తున్నామని ఎస్టీయు రాష్ట్రశాఖ సహాధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అజాంబేగ్, మౌలాలి, రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ గిరిబోయిన నాగేంద్ర, శివశంకర్, శివప్రసాద్‌రెడ్డితో పాటు పలువురు పేర్కొన్నారు. శు క్రవారం కలెక్టరు కార్యాలయం ఎదురుగా ధర్నా నిరసన చేపట్టారు. రాష్ట్ర పిలుపుమేరకు నంద్యాల జిల్లాశాఖ పక్షాన పాఠశాల వదిలిన తరువాత సాయంత్రం 5 గంటలకు కలెక్టరు కార్యాలయం వద్ద భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఉపాధ్యాయ సంఘాల సూచనలు, సలహాలు పెడచెవిన పెట్టి అశాస్త్రీయ విధానాలను అనుసరిస్తు పాఠశాల విద్యాశాఖను అబాసుపాలుచేస్తున్నారని ఆరోపిం చారు. ఆర్థికశాఖ అనుమతి లేకుండా జనవరిలో ఒకసారి, జూన్‌లో మరోసారి పదోన్నతులు నిర్వహించి నేటికి జీతాలు ఇవ్వకుండా క్యాడర్ స్ట్రేంత్ నమోదులో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయులు గృహరు ణాలు, వ్యక్తిగత రుణాలు, పిల్లల విద్యాసంబంధమైన ఫీజులు, కుటుంబంలోని సీనియర్ సిటిజన్స్‌కు అవస రమైన వైద్య పరీక్షల ఖర్చులకు ఇబ్బందులు పడుతు న్నామని ఆరోపించారు. చిన్నచిన్న తప్పిదాలకు ఉపాధ్యా యులపై కక్షపూరితమైన వైఖరితో వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా రెవిన్యూ అధికారి బిజ్జం పుల్లయ్యకు అందజేశారు. కార్యక్ర మంలో ప్రసాద్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, హరిప్రియనందరెడ్డి, నాగరాజు, నాగేశ్వర్‌నాయక్, రామకృష్ణారెడ్డి, సుబ్బయ్య, నరసింహారావు, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మణ్, శివశంకర్, నాగేంద్రకుమార్, నాగేశ్వర్‌రెడ్డి, రంగస్వామి, వరకుమార్, చంద్రమౌళి, చిన్నపురెడ్డి, మద్దిలేటి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖలో ఎస్సీ, ఎస్టీ అధికారులను బదిలీచేయడం తగదు



**నంద్యాల క్రైం, ఆగష్టు 4, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటుచేసే ప్రభుత్వ పోలీస్ అనుబంధ రంగాల్లో ఎస్సీ, ఎస్టీలకు అవకాశం కల్పించాలని పోలీస్ డిపార్టుమెంటులో ఎస్సీ, ఎస్టీ అధికారులే ఎక్కువశాతం సస్పెన్షన్‌కు గురవుతున్నారని నంద్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సంటిగారి దిలీప్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ఫైర్ డిపార్టుమెంటు డైరెక్టరు జనరల్ అంబేద్కర్ ఇండియన్ మిషన్ వ్యవస్థాపకులు పివి సునీల్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. నంద్యాల్లోని ఫైర్‌స్టేషన్ అవరణలో వున్న పెట్రోల్ బంక్‌ను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయి జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డితో పాటు ఫైర్ అధికారులతో కలిసి పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు. దళితుల అభ్యున్నతి కోసం ఎస్సీ, ఎస్టీ పేద ప్రజల జీవన విధానాలుమార్చేలా పోలీస్‌డిపార్టు మెంటు నుండి సహాయ సహకారాలు అందించాలని, ఎస్సీ, ఎస్టీ కేసుల విషయంలో ఎక్కడా రాజీపడే అవకాశం ఇవ్వకుండా చూడాలని దళితుల అభ్యున్నతి కోసం వారి ఎదుగుదల కోసం కృషిచేయాలని దిలిప్‌రాజ్ కోరారు. రాష్ట్రస్థాయిలో పోలీస్‌డిపార్టుమెంట్‌లో ఎస్సీ, ఎస్టీ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. చిన్నచిన్న పొరపాట్లకు కూడ ఎస్సీ, ఎస్టీ అధికారులను బలిచేయడం తగదన్నారు. ప్రభుత్వం చేపట్టె సంక్షేమ పథకాల అమలులో మానిటరింగ్ సభ్యులు చురుగ్గా పాల్గొంటు న్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు డా.రాజు, నాగేష్, దేవసహాయం, పరుశు రాముడు, సుబ్బన్నతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను పకడ్బందీ చేయాలి - ఆర్డీఓ



**జూపాడుబంగ్లా, ఆగష్టు 4 ప్రభాతవార్త :** ఓటరు జాబితా ను పకడ్బందీగా చేయాలని ఆత్మకూరు ఆర్డీఓ దాసు తెలి పారు. శుక్రవారం జూపాడుబంగ్లా తహశీల్దార్ కార్యాల యంలో బీఎల్‌వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్‌లెవెల్ అధికారులు ఈ నెల 21 లోపు ఇంటింటి ఓటర్ల పరిశీలన పూర్తి చేసి, స్వచ్ఛ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల న్నారు. బిఎల్ఓలు డోర్‌టూ డోర్‌సర్వే కచ్చితంగా తిరగా లని సర్వేలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భాధ్యతను వివరించి కొత్త ఓటరుగా చేర్పించేందుకు వారి వివరాలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బిఎల్ఓలను నియమించడం జరిగిందని, విధుల పట్ల బి ఎల్ఓలు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అదే విధంగా వాలంటర్లీను ఇంటింటి సర్వేకు తీసుకెళ్తే బిఎల్ఓల ఉద్యోగాలు ఊడి పోతాయ న్నారు. ఈ విషయంలో ఎన్నికల కమీషన్ చాలా సీరి యస్‌గా వుందని, అందరు అప్రమత్తతో విధులు నిర్వహిం చాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పుల్లయ్య యాదవ్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ స్థితి గతులు, ఎవ్వరైన మరణించిన ట్రాన్‌జె ండర్లు, 80 సంవత్సరాలు పైబడిన వృద్ధుల పేర్లను ఖచ్చితంగా బిఎల్ఓ రిజిష్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఓటరు జాబి తాలో ఫోటోలను కూడా సరి చేయాలన్నారు. బిఎల్ఓలు, బిఎల్ఓ సూపర్‌వైజర్లకు రాజకీ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. అర్హులైన ఏ ఒక్కరిరూ ఓటరు జాబితా నుంచి తప్పిపోకూడదన్నారు. షిఫ్ట్ అయిన వారి కి, రెండు పోలింగ్ బూతులలో నమోదైన ఓటర్లకు నోటీ సులు ఇచ్చి తొలగించడం జరుగుతుందన్నారు. డిప్యూటీ తహశీల్దార్లు చంద్రశేఖర్, నాగన్న, ఆర్ఐ శ్రీరంగారెడ్డి, ఏఎస్ఓ హనుమంతు, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# ప్రజల్లో తిరుగుతున్నందుకే..ప్రజా సమస్యలు అర్థమవుతున్నాయి..!

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోని, ఆగస్టు 4, ప్రభాతవార్త :** తాము ప్రజల్లో తిరుగుతున్నందుకే..ప్రజా సమస్యలు మాకు అర్థమై వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఇందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నియోజకవర్గ ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణలోని సిఆర్‌నగర్, పంజరపోల్, బిఎస్ లాడ్జ్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో ప్రతి గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. వార్డులో మురికి కాలువలు, వీధిలైట్లు, రోడ్లు, కల్వర్టులు పరిశీలించారు. నవరత్నాలు ప్రజలకు ఎంతవరకు అందుతున్నాయో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా మరిన్ని వ్యాధులను చేరుస్తూ రైతులకు, కార్మికులకు, మహిళలకు, గర్భిణిస్త్రీలకు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు సిఎం జగన్ అండగా నిలబడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్మెల్సీ మధుసూదన్, వైసిపి ఆదరణ పట్టణ అధ్యక్షులు బి దేవా, మురళిరెడ్డి, వాడి ఇంచార్జ్ ఎర్రిస్వామి, కామాక్షి తిమ్మప్ప, చంద్రశేఖర్‌రెడ్డి, రామలింగేశ్వర్, ఎంఈలు సచివాలయ సిబ్బంది, స్టేట్ డైరెక్టర్లు రేణుక, మంజుల, శ్రీలక్ష్మి, జులేఖ, శ్రీదేవి, రవి, తాయన్న, బికె లక్ష్మన్న, నాగరాజు, లక్ష్మీనారా యణ, రైల్వే ఈరన్న, లాల్ భాషా, జహీర్ తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్య అభివృద్ధి శిక్షణతో ఉద్యోగ అవకాశాలు : మంత్రి జయరాం

- మంత్రి గుమ్మనూరు జయరాం



**ఆలూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** నైపుణ్య అభివృద్ధి శిక్ష ణతో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం పట్టణం లోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఏపి నైపు ణ్య అభివృద్ధి సంస్థ వారి ఆద్వర్యంలో నిర్వహించిన మే గాజాబ్‌మేళా కార్య క్రమానికి మంత్రి జయరాం ముఖ్య అతిథిగా హాజరై శిల్క్ హబ్ కేంద్రాన్ని ప్రారంభించారు. నైపుణ్య అభివృద్ధి శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మంత్రి సర్టిఫికేట్లను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ యువతలో పలురకాల నైపుణ్యాలు గుర్తించి వారికి సరైన శిక్షణ ఇచ్చి ఉపాధి మార్గాలు చూపించడం అభినందనీయమని ప్రశంసిం చారు. మెగాజాబ్ మేళాలలో 825ఉద్యోగ అవకాశాలు ఖాళీలు ఉండగా ఈ మేళాకు 442మంది యువకులు పాల్గొన్నారు. వీరిలో 198మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ జాబ్‌మేళాకు విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి దీప్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకర్‌ప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా మేనేజర్ కిరణ్, ఆలూరు వైకాపా మండల కన్వీనర్ వీరేష్, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ సిబ్బంది తదితరులున్నారు.

## కురువలకు మాదాసి కురువం మాదారి కురువ సర్టిఫికెట్లు ఇవ్వాలి

- ఎమ్మెల్సీ బిటి నాయుడు



**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 4, ప్రభాతవార్త:** కురువలకు మాదాసి కురువం, మాదారి కురువ సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని రాష్ట్ర కురువ సాధికార కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. సామాజిక అంశంమైన కురువ కులస్తులు వలసల జీవితం జీవిస్తునందుకు కురువ కులం బిసి జాబితాలో ఎక్కడ కూడ లేదు, ఎస్సీ జాబితాలో మాదారి కురువ, మాదా సి కురువ సీరియల్‌నెంబర్ 31 ఉన్నది ఆ సీరియల్ నంబరు ప్రకారం కురువలకు మాదాసి కురువ, మాదారి కురువ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఈకారణంగా కురువలు విద్య ఉద్యోగ సామాజిక రాజకీయ రంగాల్లో అన్ని కోల్పోవాల్సి వచ్చిందని దీన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి కురువలకు మాదాసి కురువ, మాదారి కురువ సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని లేని పక్షంలో టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుతో మాట్లాడి కురువలకు న్యాయం జరిగేవిధంగా చుస్తానని హామి ఇచ్చారు. రాష్ట్ర కురువ సాధికార కమిటీ సభ్యులు కురువ నాగరాజు మాట్లాడుతూ జిఓ నం.53 ద్వారా కురువలకు వరగబెట్టింది ఏమిలేదని ఈజిఓతో కురువలకు ఏమాత్రం ఉపయోగం లేదని తక్షణమే కురువలకు మాదాసి కురువ మాదారి కురువ ఎస్సీ సర్టిఫి కెట్లు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, దిష్టిబొమ్మలు తగలబెట్టు ట, కలెక్టరేట్ ముట్టడిలు, ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కురువ సాధికార కమిటీ సభ్యులు వర్ల మహానంది, 8వ వార్డు కార్పొరేటర్ పరమేష్, పర్ల ఎల్లప్ప, దళిత రత్న రాష్ట్ర అవార్డు గ్రహీత శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుందూనదిలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టండి

- రోజుకు 200పైగా ట్రాక్టర్ల అక్రమ ఇసుక రవాణా... పట్టించుకోని అధికారులు



**నంద్యాల టెక్కె, ఆగష్టు 04, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం, నందమూరినగర్ ప్రాంతాల్లోని కుందూనది ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక రవాణాను అధికారులు అరికట్టాలని సీపీఐ, అనుబంధ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న ప్రాంతాలను సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, పట్టణ సహాయ కార్యదర్శి జి.సోమన్న, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుబ్బరాయుడు, ఏఐటీయూసీ పట్టణ కార్యదరి డి.శ్రీనివాసులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల అండతో వారి అనుచరులు కుందూనదిలో ప్రొక్లెయిన్‌లు ఉపయోగించి రోజుకు 200కు పైగా ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందని ఆరోపించారు. ఇంత భారీ ఎత్తున అక్రమ రవాణా జరుగుతున్నా, ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదంటే వారికి మామూళ్లు ముడుతున్నట్లు అర్థం అవుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణాపై గతంలో సీపీఐ చేసిన పోరాటాల ఫలితంగా అధికారులు తూతూమంత్రంగా దాడులు చేసి చేతులు దులుపుకున్నారని తిరిగి యధావిధిగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా అవినీతి అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుని అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను వారు కోరారు. లేనిపక్షంలో సీపీఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని తెలిపారు.

# రాష్ట్రంలో అగ్నిప్రమాదాలు తగ్గుముఖం

- రాష్ట్ర డిజిపి ఎఫ్ఎస్ అనిల్‌కుమార్

**నంద్యాల క్రైం, ఆగష్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎక్కడైనా విపత్తులు జరిగినా ప్రమాదలు జరిగినా వరదలు వచ్చినా వాటిని నివారించేందుకు పోలీస్‌శాఖ ఎఫ్ఎస్ ముందుంటాయని రాష్ట్ర డిజిపి ఎఫ్ఎస్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల ఫైర్ సర్వీస్‌అవణలో ఆ శాఖ ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకును డిజిపిఎఫ్ఎస్, నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఫైర్ అధికారులతో కలిసి అయన పెట్రోల్ బంకును ప్రారంభించారు. ముందుగా ఫైర్ సిబ్బంది ఏర్పాటుచేసిన కార్యక్రమాలను ఆయన తిలకించారు. అనంతరం డిజిపిఎఫ్ఎస్ మాట్లాడుతూ పోయిన సంవత్సరం పోలిస్తే ఈసంవత్సరం రాష్ట్రంలో ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ప్రతి సంవత్సరం అగ్నిమాపక శాఖ అధ్వర్యంలో ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధునిక పరికరాలతో రీస్కటీమ్‌తో ప్రమాదాలను నివారణకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పెట్రోల్‌బంకు నుంచి వచ్చే సంవత్సర ఆదాయం సిబ్బంది సంక్షేమానికి ఉపయోగపడుతుందని తెలిపారు. 15 కమిషన్ ద్వారా దేశంలో, రాష్ట్రంలో 200 అధునిక పరికరాలను తీసుకువచ్చిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశాఖకు అవసరమైన సిబ్బందిని సమకూర్చడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎలాంటి విపత్తులు జరిగినా వాటిని ఎదుర్కొవడానికి ఫైర్‌శాఖ సిద్దంగా ఉందని తెలిపారు.



## మనదపల్లి చంద్రబాబు పర్యటనలో రాళ్లదాడి పిరికిపంద చర్య

- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ

**ఆదోని, ఆగస్టు 4, ప్రభాతవార్త :** మనదపలి చంద్రబాబు పర్యటనలో రాళ్లదాడి పిరికిపంద చర్య అని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్ర బాబునాయుడు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యు ద్ధభేరి అనే కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లాకు వచ్చిన చంద్రబాబుని అడ్డుకోవడం మార్గమధ్య లో వైసిపి గూండాలు లారీని అడ్డుపెట్టారని అంగళ్ల దగ్గ ర టిడిపి, వైసిపి కార్యకర్తలు పరస్పర గొడవలకు దిగ దంతో హైటెన్షన్ వాతావరణం నెలకొందన్నారు. టిడిపి బ్యానర్లను వైసిపి కార్యకర్తలు చింపేయడం దానిని అడ్డుకోవడానికి వెళ్లిన టిడిపి ఎంపిటిసి దేవేందర్‌ను వైసిపి కార్యకర్తలు తీవ్రంగా గాయపరిచారన్నారు. స్థాని క మంత్రి పెద్దిరెడ్డి బాంబులకే భయపడని మనిషి ఆయన నువ్వు వేసే రాళ్లకు భయపడతాడు అభం శు భం తెలియని టిడిపి కార్యకర్తలపై దాడులు చూస్తుంటే పోలీసులు చోద్యం చూస్తూ కూర్చుంటారా అంటూ పోలీ సులను పోలీసు వ్యవస్థను కృష్ణమ్మ ప్రశ్నించారు. మొ న్న పులివెందులలో నిన్న చిత్తూరులో మా కార్యకర్తలను అడ్డుకోవాలని చూస్తే తస్మాత్ జాగ్రత్త రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అని అన్ని గుర్తుంచుకుంటాం అన్నారు. తగిన రీతిలో సమాధానం ఇస్తాం..అంటూ కృష్ణమ్మ హెచ్చరించారు. పాలన చేయడానికి చేతగాని పాలకులు రౌడీయిజం చేయడానికి రౌడీలను మాత్రం రెడీగా ఉంచుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైకో ముఖ్యమంత్రి, సైకో మంత్రులు, సైకో వైకాపా నాయకులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నీలి శ్రీనివాసులు



**బనగానవల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త:** బనగానపల్లెలోని భానుముక్కల సహకార పరపతి సంఘం సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు కోఆపరేటివ్ మినిస్టర్ కాకాని గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. విజయవాడలోని ఏ కన్వెన్షన్‌హాల్‌లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకు 60 సంవత్సరాల వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భానుముక్కల పీఏసీఎస్‌కు ఫస్ట్ బెస్ట్ అవార్డు, ప్రశంసాపత్రం, రూ. 50వేలు నగదు ప్రోత్సాహంను సొసైటీ చైర్మన్ నీలి శ్రీనివాసులు, సీఈవో అబ్దుల్ మునాఫ్‌లు మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా నీలి శ్రీనివాసులు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతోనే ఈ అవార్డు రావడం జరిగిందని ఆయన తెలిపారు.

## ట్రాక్టర్లు సీజ్ - రూ.1.65లక్షల పన్ను వసూళ్లు

**బేతంచెర్ల, ఆగస్టు4, ప్రభాతవార్త:** రహదారుల పన్నులు చెల్లించకుండా తిరుగుతున్నా ట్రాక్టర్లను సీజ్ చేసి రూ.1.65లక్షల పన్ను వసూళ్లు చేసినట్లు డోన్ ఎంవీఐ క్రాంతికుమార్ శుక్రవారం తెలిపారు. పట్టణంలోని వివిధ కూడళ్లల్లో వాహనాల తనిఖీ చేసిన ఎంవీఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ మండలంలో దాదాపు 200 ట్రాక్టర్లు రహదారుల పన్ను కట్టాల్సి ఉందన్నారు. పన్ను చెల్లింపు కోసం మొబైల్ ఫోన్లల్లో యాప్ సౌకర్యం కల్పించినా ఎవరు కట్టడంలేదని ఆయన అన్నారు. ప్రతిఒక్క వాహనాన్ని తనిఖీచేసి పన్నులు చెల్లించని వాహనాలతో జరిమానాతో కూడిన పన్నులను కట్టించుకుంటామని హెచ్చరించారు. యజమానులు వెంటనే వారి వారి వాహనాల పన్నులను యాప్‌ల ద్వారా చెల్లించాలని ఆయన కోరారు. తనిఖీలో ఆయనతోపాటు సిబ్బంది ఉన్నారు.

## గోనెగండ్లకు చేరిన ఎల్లెల్సీ నీరు



**గోనెగండ్ల ఆగష్టు 4 ప్రభాతవార్త :** తుంగభద్ర దిగువ కాలువ నీరు శుక్రవారం గోనెగండ్ల సెక్షన్‌ను చేరాయి. 138 క్యూసెక్కుల నీరు గోనెగండ్లను చేరినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. నీరు కాలువలకు వచ్చిన వెంటనే గోనెగండ్లకు చెందిన రైతులు, నాయకులు, అదికారులు కాలువలో గంగాదేవికి పూజలు చేశారు. విడుదల అయిన 138 క్యూసెక్కుల నీటిని కోడుమూరు డివిజన్‌కు విడుదల చేశారు. అనంతరం పంట భూములను అందించనున్నట్లు ఇరిగేషన్ అదికారులు తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల ఆదేశాలు వచ్చిన తరువాత గోనెగండ్ల, అలువాల ఎస్ఎస్ ట్యాంక్‌లను విడుదల చేస్తామని ఎల్లెల్సీ ఏఈ ఉదయ్‌బాస్కర్ తెలిపారు.

## మైపర్‌లో అభినందన సభ



**కర్నూలు విద్య, ఆగష్టు 4, ప్రభాతవార్త:** కర్నూలు నగరం లోని మైపర్ ఫార్మసి కళాశాల యందు నైపర్‌లో ఇంటిగ్రేటెడ్ పిహెచ్‌డి సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందన సభ నిర్వహించడం జరిగింది. సభకు కళా శాల యొక్క డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్, కళాశాల యొక్క అకాడమిక్ డైరె క్టరు డా.స్టెల్లా సతీష్‌లు పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా డా.ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ నైపర్ నందు ఎం ఫార్మసికి అర్హత సాధించిన విద్యార్థులకు పి సుధీర్ అల్ ఇండియా సెకెండ్‌ర్యాంకు వి దినేష్ కుమార్ అల్ ఇండియా 137వర్యాంకు, సి నాగదుర్గ ప్రశాంతి 142వ ర్యాంకు సి మాన్య కిశోర్ 2806 ర్యాంకులు సాధించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈసందర్భంగా గెట్-2023 నందు అర్హత సాధించిన విద్యార్థులను అభినందించడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జె రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, అకాడమిక్ డిన్ ఎం రాజ్‌కుమార్, కళాశాల అధ్యాపక సిబ్బంది, అధ్యా పకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు, పాల్గొన్నారు. ఈసందర్భంగా డా.ఆది మూలపు సతీష్ నలుగురు విద్యార్థులు ప్రభుత్వం అందించు జగనన్న విద్యాదీ వెన ద్వారా ఆర్థికసాయం పొంది నైపర్ నందు అర్హత సాధించుట దార్షనియం అని పేర్కొన్నారు.

## పలు అలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బిసి దంపతులు



**బనగానపల్లె రూరల్, ఆగష్టు 4, ప్రభాతవార్త:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి, ఆయన సతీమణి బిసి ఇంద్రారెడ్డిలు శుక్రవారం పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. బేతంచెర్లమండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో స్వామివారిని, శ్రీలక్ష్మీదేవి అమ్మవార్లనుదర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీయాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయాన్నిదర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలునిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బిసి దంపతులచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన పెద్దమ్మతల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరికి పంటలు బాగ పండి అందరు సుభిక్షంగా ఉండాలన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం ; ఎమ్మెల్యే తోగరు ఆర్థర్



**మిడుతూరు, ఆగస్టు04, ప్రభాతవార్త ;** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో 90 శాతానికి పైగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిందని ఎమ్మెల్యే తోగరు ఆర్థర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రమైన మిడుతూరులో నియోజకవర్గ ఎమ్మెల్యే తోగరు ఆర్థర్ గడపగడపకకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని మొదట బీసీ కాలనీ నుంచి గడపగడప కార్యక్రమం ప్రారంభం కాగా ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పథకాలు అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పథకాల ద్వారా మీరు ఏ మేరకు లబ్ధి పొందారు అనే విషయం ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. ప్రతి ఇంటింటికి సీఎం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నాడని ప్రజలు సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో డ్రైయినేజీలు, రహదారులు ఏర్పాటు చేయాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకు లు సీతారాముడు, వెంకటస్వామి, కాల రమేష్, సుకూర్, ఇనాయతుల్లా, నాగన్న, బన్నూరు మహేష్, సుంకేసుల పుల్లయ్య, ఎంపీడీఓ జీఎంఎస్ రెడ్డి, తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ఏఓ పేరునాయక్, ఈవోఆర్‌డీ ఫక్రుద్దీన్, సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్ఐ మారుతిశంకర్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే సిఎం జగనన్న లక్ష్యం..



**తుగ్గలి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** జగనన్న ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన అందిస్తు న్నారని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలిలో 3వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక వైసిపి సీనియర్ నాయకుడు శ్రీనివాసులురెడ్డి, విజయమ్మ, యువ నాయకులు మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డిలతో పాటు బెస్త సంఘం నాయకుడు ఎర్రిస్వామి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించారు. అలాగే ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ లబ్దిని వివరిస్తూ, ఇంకా ప్రభుత్వం నుండి ప్రజలు ఏమి కోరుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో దేశచరిత్రలో సిఎం జగన్ మొదటిస్థానంలో ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిట్టా నాగేష్, ఎర్రగుడి రామచంద్రారెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, రాంకొండ సుధాకర్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, అట్ల గోపాల్‌రెడ్డి, బసి రెడ్డి, కడమకుంట్ల అమర్ నాథ్‌రెడ్డి, మారెళ్ల సుధాకర్‌రెడ్డి, లింగన్న, వక్ఫ్‌బోర్డు చైర్మన్ హుస్సేన్, శభాష్‌పురం రాఘవరెడ్డి, లలితా రామచంద్ర, ఆయాశాఖల అధి కారులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దికెరలో శతాధిక వృద్ధురాలు మృతి



**మద్దికెర, ఆగస్టు 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరకు చెందిన బత్తిన మారెక్క(110) ఆరోగ్యంగా జీవించి నేడు మరణించడం జరిగింది. ఈ కాలనీలో ఇన్ని సంవత్సరాలు జీవించిన మహిళగా గుర్తింపు పొందింది. భర్త సుంకప్ప వడ్రంగి పనిచేస్తూ గత కొన్ని సంవత్సరాల క్రితం మరణించడం జరిగింది. వీరికి ముగ్గురు కుమారులు కలిగి వున్నారు. విషయం తెలుసుకున్న పలు రాజకీయ పార్టీల నాయకులు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మంత్రాలయం ఎంఎల్ఏను కలిసిన హిందూపురం ఎంపి



**మంత్రాలయం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డిని హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ శుక్రవారం కలిశారు. రాంపురంలోని ఎంఎల్ఏ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 21వ తారీఖున జరిగే తమ అన్న కుమార్తె వివాహ వేడుకలకు హాజరు కావాలని ఎంఎల్ఏకు వివాహ పత్రికను అందజేసి ఆహ్వానించారు. అనంతరం ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఎంఎల్ఏ సానుకూలంగా స్పందిచినట్లు ఎంపి తెలిపారు. అనంతరం వైసిపి సీనియర్ నాయకులు సీతారామిరెడ్డిని కలిశారు. వీరివెంట వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, కురువ సంఘం జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు కురువ మద్దిలేటి, పెద్దకడబూరు మాజీ ఎంపిపి రఘురాం, భీరప్ప తదితరులు ఉన్నారు.